# హైదరాబాద్ పల్స్

జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...

epaper.hyderabadpulsenews.in



విలేకరులు కావలెను

హైదరాబాద్ పల్స్ జాతీయ తెలుగు దినపత్రిక

"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాడ్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్

- Dr. RAHUL KUMAR 9989834020
- K. Naveen Kumar 94406 53413

www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad



సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 206 | పేజీలు : 08 | గురువారం | 06-08-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.


## 'తుమ్మిడిహెట్టి' అంశంపై మహారాష్ట్రతో

# చర్చలకు జోక్యం చేసుకోండి

- జల్‌శక్తి మంత్రికి సీఎం రేవంత్ విజ్ఞప్తి
- ఢిల్లీ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి
- కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ
- తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు ఎత్తు పెంపు అంశంపై సమావేశంలో చర్చ

2



హైదరాబాద్ పల్స్,డెస్క్

ప్రాణహిత నదిపై తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణం ఎత్తు పెంపునకు మహారాష్ట్ర నుంచి అనుమతులు ఇప్పించాలని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బ్యారేజీ ఎత్తు పెంపుతో ఆ రాష్ట్రానికి ముంపు ప్రభావం పెద్దగా ఉండదని వివరించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి ఇవాళ జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను ఆయన కార్యాలయంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డితో కలిసి భేటీ అయ్యారు.గతంలో తుమ్మిడిహెట్టి వద్ద 148 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మాణానికి రెండు రాష్ట్రాల మధ్య కుదిరిన ఒప్పందాన్ని వివరించారు. 152 మీటర్ల ఎత్తు వరకు బ్యారేజీ నిర్మించినా ముంపులో పెద్దగా తేడా రాదని జల్‌శక్తి మంత్రికి రేవంత్ రెడ్డి వివరించారు. తుమ్మిడిహెట్టి అంశంపై మహారాష్ట్రతో చర్చలకు జోక్యం చేసుకోవాలని కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశారు.

**తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు ఎత్తు పెంపుపై చర్చ**

తుమ్మిడిహెట్టి ప్రాధాన్యత, ప్రాజెక్టుకు అనుమతులు మంజూరు కోరుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి తాను రాసిన లేఖ, దానికి ప్రధానమంత్రి కార్యాలయం స్పందించి జల్?శక్తికి పంపిన లేఖ విషయాన్ని రేవంత్‌రెడ్డి ఆ శాఖ మంత్రితో ప్రస్తావించారు. తుమ్మిడిహెట్టి వద్ద 148 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మాణానికి గతంలోనే రెండు రాష్ట్రాల మధ్య ఒప్పందం కుదిరిన విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు.తుమ్మిడిహెట్టి వద్ద 148 మీటర్ల నుంచి 152 మీటర్ల వరకు ఎత్తుతో బ్యారేజీ నిర్మించే అంశంపై



## అత్యవసర సేవలకు

2

# 112

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

తెలంగాణలో అన్ని అత్యవసర సేవల కోసం రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ డయల్ 112 సేవలను అధికారికంగా ప్రారంభించారు. 100 పోలీస్, 101 అగ్నిమాపక, 108 వైద్య సేవలను ఒకే గొడుగు కింద 112 ద్వారా అందుబాటులోకి తెచ్చారు.

- ఇకపై అత్యవసర సేవలకు '100' కాదు - '112' నొక్కాలి
- డయల్ 112 సేవలను ప్రారంభించిన డీజీపీ సీవీ ఆనంద్
- అత్యవసర సమయాల్లో అండగా ఉండేందుకు అందుబాటులో 112 సేవలు
- ఒకే గొడుగు కిందకు పోలీసు, అగ్నిమాపక, వైద్య సేవలు

## మోదీ వీడియో తొలగింపు అంశం క్షమాపణ చెప్పిన మార్క్ జుకర్‌బర్గ్!

2

## విశాఖ రూపురేఖలు మార్చే

# మాస్టర్ ప్లాన్..

**సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష**



2

- విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధి ప్రణాళికలపై సీఎం చంద్రబాబు సమీక్ష
- రూ.9.50 లక్షల కోట్ల భారీ ఎట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యం
- ప్రభుత్వ వాటాగా రూ.4 లక్షల కోట్లు, ప్రైవేట్ రంగం నుంచి రూ.5.30 లక్షల కోట్లు
- మూలపేట పోర్టు నుంచి రాజమండ్రి అఖండ గోదావరి ప్రాజెక్టు వరకు అభివృద్ధి
- ఏఐ డేటా సెంటర్లు, పోర్టు ఆధారిత పరిశ్రమలు, పర్యాటకంపై ప్రత్యేక దృష్టి

హైదరాబాద్ పల్స్,డెస్క్

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో అత్యంత కీలకమైన విశాఖ ఎకనామిక్ రీజియన్అ భివృద్ధి ప్రణాళికలపై ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ బృహత్ ప్రాజెక్టు ద్వారా సుమారు రూ.9.50 లక్షల కోట్ల

## చంద్రబాబుతో రేవంత్ కుమ్మక్కయ్యారా?

**హరీశ్ రావు ఘాటు వ్యాఖ్యలు**



2

- సమ్మక్క-సారక్క ప్రాజెక్టుపై చంద్రబాబుతో రేవంత్ కుమ్మక్కయ్యారా
- సమ్మక్క సాగర్ నీళ్లను ఏపీకి ధారాదత్తం చేసేందుకు రేవంత్ సర్కార్ సిద్ధపడిందన్న హరీశ్
- దీనిపై రేవంత్ నోరు విప్పాలని డిమాండ్
- తెలంగాణ ప్రజల నోటికాడి ముద్దను లాక్కునేందుకు చంద్రబాబు కుట్రలు పన్నుతున్నారని మండిపాటు

## పాఠశాల విద్యకే

# 44,527 కోట్లు

- సీఎం విజయ్ తొలి బడ్జెట్‌లో విద్యా రంగానికి పెద్దపీట..
- కామరాజర్ మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు
- 10 వేల పాఠశాలల్లో సూపర్ క్లీన్ క్యాంపస్ పథకం
- కళాశాల విద్యార్థులకు ల్యాప్‌టాప్‌ల కోసం రూ.2,000 కోట్లు
- సంక్షేమ పథకాలకు భారీ నిధుల కేటాయింపు
- అదనంగా రూ.16 వేల కోట్ల ఆదాయం రాబట్టడమే లక్ష్యం

2



హైదరాబాద్ పల్స్,డెస్క్

ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) ప్రభుత్వ తొలి పూర్తి స్థాయి బడ్జెట్‌లో విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యం లభించింది. 2026-27 ఆర్థిక సంవత్సరానికి పాఠశాల విద్య కోసం రూ.44,527 కోట్లు కేటాయించినట్లు

## రైతులు ఆత్మహత్యలు

# చేసుకుంటున్నారు

**కూటమి ప్రభుత్వంపై జగన్ విమర్శనాస్త్రాలు**

- దేవరపల్లిలో పొగాకు రైతులను కలిసిన వైఎస్ జగన్
- కూటమి పాలనలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తీవ్ర ఆరోపణలు
- పొగాకుకు గిట్టుబాటు ధర లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన
- వైసీపీ హయాంలో ఉన్న సున్నావడ్డీ, రైతు భరోసా
- పథకాలు రద్దు చేశారని విమర్శ
- ప్రభుత్వం సిండికేట్లతో కుమ్మక్కై రైతులను మోసం చేస్తోందని జగన్ ధ్వజం

2



హైదరాబాద్ పల్స్,డెస్క్

వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్.. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రభుత్వ విధానాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. తూర్పు గోదావరి జిల్లా దేవరపల్లిలో బుధవారం పర్యటించిన

# "బ్లాస్ట్ కాదు వేస్ట్"..

**విజయ్ సర్కారు తొలి బడ్జెట్‌పై స్టాలిన్ స్పందన ఇదే!**

- టీవీకే ప్రభుత్వ తొలి బడ్జెట్‌పై విరుచుకుపడిన స్టాలిన్
- ఇది ద్రవిడ మోడల్ బడ్జెట్‌కు రీమేక్ అని తీవ్ర విమర్శ
- ఎన్నికల కీలక హామీలను విస్మరించారని ఆరోపణ
- డీఎంకే పథకాలకే పేర్లు మార్చారని ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్య
- అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామన్న ప్రతిపక్ష డీఎంకే

2



హైదరాబాద్ పల్స్,డెస్క్

తమిళనాడులో కొత్తగా కొలువుదీరిన టీవీకే ప్రభుత్వం ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్‌పై డీఎంకే అధినేత, మాజీ ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ బడ్జెట్ పూర్తిగా నిరాశపరిచిందని, ఇందులో కొత్తదనం లేదని, దూరదృష్టితో కూడిన పథకాలు కరవయ్యాయని ఆయన విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన కీలక హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని

## ఇంటర్ కాలేజీల

# ఫోర్జరీ కేసు..

**ఫైర్ డీజీ సంతకాలు కూడా ఫోర్జరీ!**

- హైడ్రా కమిషనర్ సంతకాలను ఫోర్జరీ చేసిన 8 కాలేజీలు
- మాజీ ఫైర్ డీజీ నాగిరెడ్డి సంతకాలను కూడా ఫోర్జరీ చేసిన కాలేజీలు
- ప్రస్తుతం ఆర్టీసీ ఎండీగా ఉన్న నాగిరెడ్డి

2



హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

హైదరాబాద్‌లోని ఇంటర్మీడియట్ కళాశాలల నకిలీ ఎన్‌ఓసీల స్కామ్‌లో మరో కొత్త నిజం వెలుగులోకి వచ్చింది. ఇంటర్ బోర్డు

## 22ఏ భూముల పేరిట ఏ ఒక్క అర్హుడికీ అన్యాయం జరగనివ్వం : మంత్రి పొంగులేటి

2

# అత్యవసర సేవలకు 112

మొదటి పేజీ రువాయి

రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి 112కు బాధితులు ఫోన్ చేయగా వారి పరిష్కారానికి సిబ్బంది మానిటరింగ్ చేస్తోంది.అత్యవసర సమయాల్లో, ఆపద కాలంలో అండగా ఉండేందుకు 112 సేవలను, ఏఐ ఆధారిత కాల్ సిస్టమ్‌ని అందుబాటులోకి తీసుకొచ్చారు.గతంలో 3-4 నిమిషాల్లో స్పందించగా ఇవాళ్టి నుంచి 2 నిమిషాల్లోనే రియల్ టైమ్ రెస్పాన్స్ ఇస్తుంది. ఈ కార్యక్రమంలో డీజీలు విక్రమ్ సింగ్ మాన్, శ్రీనివాస్, కమల్ హాసన్ రెడ్డి, సీపీ రమేష్ రెడ్డి, సుమతి, సజ్జనార్, జాయింట్ సీపీ గజరావ్ బోపాల్, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ సికా గోయల్, సీఐడీ చీఫ్ చారు సిన్హా పాల్గొన్నారు.

**112 కాల్‌తో మొత్తం 18 సేవలు**

112కు సంబంధించి విజయవంతంగా పరీక్షలన్నీ పూర్తి చేసి ప్రారంభించారు. పోలీస్, మెడికల్, ఫైర్, విమెన్ సమస్యలు, హైడ్రా కోసం 112 లో యాడ్ చేశారు. చైల్డ్ హెల్ప్‌లైన్, డిజాస్టర్ మేనేజ్మెంట్, ఎలక్ట్రిసిటీ, జీహెచ్ఎంసీ లాంటి 18 సేవలు 112కు డయల్ చేస్తే ఫాల్ అప్ చేస్తున్నారు. ప్రజల్లో అవగాహన కల్పించి, సకాలంలో సేవలు అందేలా పోలీసులు చూస్తున్నారు. అంతేకాదు ఎన్ఆర్ఐ డెస్క్ కూడా అందుబాటులోకి తెచ్చి వారి సమస్యలు 112కు కాల్ చేస్తే పరిష్కరించేలా చర్యలు చేపట్టారు.112కి ఓ కాలర్ లైవ్ కాల్ చేసి గొడవలు అల్లర్లు జరుగుతున్నాయని చెప్పగా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు ఫాల్ అప్ చేశారు. సకాలంలో స్పందించినందుకు కాలర్ హర్షం వ్యక్తం చేశారు.

**కృత్రిమ మేధ ఆధారిత 112 సేవలు**

ప్రస్తుత టెక్నాలజీని దృష్టిలో పెట్టుకుని తెలంగాణ ప్రభుత్వం కృత్రిమ మేధ ఆధారిత 112 సేవలు అందుబాటులో తెచ్చింది. 100,112కు కాల్ చేసిన వెంటనే ఆపరేటర్ కాల్ లిఫ్ట్‌చేసి లైవ్ లోనే వెంటనే స్పందించి సంబంధిత శాఖలకు బదిలీ చేస్తున్నారు. దేశంలోనే తొలిసారి ఏఐ, మానవ వనరుల ఆధారిత 112 సేవలు రాష్ట్రం ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చారు.

# విశాఖ రూపురేఖలు మార్చే మాస్టర్ ప్లాన్..

మొదటి పేజీ రువాయి

భారీ పెట్టుబడులను ఆకర్షించడం లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది.ఈ సమీక్షా సమావేశంలో వీఈఆర్ ప్రాజెక్టు ఆర్థిక స్వరూపాన్ని, కార్యాచరణను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మొత్తం పెట్టుబడులలో భాగంగా ప్రభుత్వం రూ.3.50 లక్షల కోట్ల నుంచి రూ.4 లక్షల కోట్ల వరకు సమకూర్చాలని, మిగిలిన రూ.5.30 లక్షల కోట్లను ప్రైవేట్ రంగం నుంచి రాబట్టేలా పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలని లక్ష్యంగా నిర్దేశించారు.'బేసిటీ' ప్రాజెక్టును యాంకర్ ప్రాజెక్టుగా చేసుకుని విశాఖ రీజియన్ అభివృద్ధిని చేపట్టాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సీఎం తెలిపారు. వీఈఆర్ పరిధిలోని ప్రతి ప్రాంతాన్ని, ప్రతి రంగాన్ని పరిగణనలోకి తీసుకుని సూక్ష్మ స్థాయి ప్రణాళికతో సమగ్రాభివృద్ధి సాధించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ అభివృద్ధి ప్రణాళిక మూలపేట పోర్టు నుంచి రాజమండ్రిలోని అఖండ గోదావరి ప్రాజెక్టు వరకు విస్తరించి ఉండాలని ఆయన సూచించారు.ఏఐ డేటా సెంటర్ల ఎకో సిస్టం, పోర్టు ఆధారిత పరిశ్రమలు, పర్యాటకం, హైడ్రోజన్, క్లీన్-టెక్ ఎనర్జీ వంటి కీలక రంగాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సీఎం ఆదేశించారు. వివిధ ప్రాజెక్టులను పరస్పరం అనుసంధానించడం ద్వారానే విశాఖ ఎకనామిక్ రీజియన్ వేగంగా ప్రగతి సాధిస్తుందని ఆయన పేర్కొన్నారు. నిధుల కన్వర్జెన్స్ పద్ధతిని అనుసరించాలని, అవసరమైన చోట వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ స్కీంను కూడా అమలు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్‌తో పాటు ఆర్థిక, పరిశ్రమలు, పురపాలక, అటవీ, ఇంధన, పర్యాటక శాఖలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# 22ఏ భూముల పేరిట ఏ ఒక్క అర్హుడికీ అన్యాయం జరగనివ్వం

మొదటి పేజీ రువాయి

తెలంగాణ రాష్ట్రంలో 22ఏ భూముల పేరిట ఏ ఒక్క అర్హుడికీ అన్యాయం జరగదని, కొత్తగా ఒక్క సెంటు భూమిని కూడా నిషేధిత జాబితాలో చేర్చలేదని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్?రెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆలోచనను అర్థం చేసుకొని అదే స్ఫూర్తితో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన వారి హక్కులను కాపాడుతూనే ప్రభుత్వ భూములను పరిరక్షించాలని స్పష్టం చేశారు. 22ఏ దరఖాస్తులు, ఫిర్యాదులను నిర్ణీత గడువులోనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్లకు మంత్రి పొంగులేటి దిశానిర్దేశం చేశారు.

22ఏ నిషేధిత భూముల అంశంపై సమీక్ష : రాష్ట్రంలో 22ఏ నిషేధిత భూములపై తరచూ వస్తున్న విమర్శలు, ఆరోపణలు, హైకోర్టు ఆదేశాలు, ప్రభుత్వ విధానాలు తదితర అంశాలను దృష్టిలో ఉంచుకుని మంత్రి పొంగులేటి శ్రీనివాస్?రెడ్డి సచివాలయంలోని తన కార్యాలయంలో క్యూర్ పరిధిలోని 22ఏ నిషేధిత భూములకు సంబంధించి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూముల విషయంలో ఏ పేదవాడికీ, ఏ నిజమైన భూహక్కుదారుడికీ అన్యాయం జరగకుండా చూడటమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. అర్హులైన వారి హక్కులతోపాటు ప్రభుత్వ భూములను రక్షించడం అనే రెండు లక్ష్యాలతో సర్కారు పనిచేస్తోందని తెలిపారు.

# ఇంటర్ కాలేజీల ఫోర్జరీ కేసు..

మొదటి పేజీ రువాయి

అఫిలియేషన్ పొందేందుకు 8 కాలేజీలు 'హైడ్రా' కమిషనర్ రంగనాథ్ సంతకాలను ఫోర్జరీ చేసిన ఉదంతం కలకలం రేపుతుండగానే... మరోవైపు, సరిగ్గా అదే బాటలో మరికొన్ని కాలేజీలు అగ్నిమాపక శాఖ మాజీ డీజీ నాగిరెడ్డి సంతకాలను కూడా ఫోర్జరీ చేసినట్లు అధికారులు గుర్తించారు.ప్రస్తుతం ఆర్టీసీ ఎండీగా ఉన్న నాగిరెడ్డి స్థానంలో వేరే అధికారులు బాధ్యతలు (ఫైర్ డీజీ) చేపట్టినప్పటికీ... సదరు కాలేజీల యాజమాన్యాలు పాత డీజీ నాగిరెడ్డి పేరుతో నకిలీ ఫైర్ ఎన్ఓసీ పత్రాలను సృష్టించి ఇంటర్ బోర్డుకు సమర్పించాయి. నాగిరెడ్డి అగ్నిమాపక శాఖలో లేకపోయినా ఆయన సంతకాలతో సర్టిఫికెట్లు రావడంపై అనుమానం వచ్చిన అధికారులు అసలు విషయాన్ని బయటకు తీశారు. దీనిపై విచారణ జరపగా, నాగిరెడ్డి పేరుతో ఫోర్జరీ సంతకాలు చేసి దొంగ ఎన్ఓసీలు తయారు చేసిన వ్యవహారం బయటపడింది. మొత్తం 8 ప్రైవేటు జూనియర్ కాలేజీలు నాగిరెడ్డి పేరుతో ఈ నకిలీ ఎన్ఓసీల అక్రమానికి పాల్పడినట్లు అధికారులు తేల్చారు.

# రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు

మొదటి పేజీ రువాయి

ఆయన, పొగాకు కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ విధ్వంసం సృష్టిస్తోందని ఆయన ఆరోపించారు.పొగాకు బ్యారన్లను పరిశీలించిన అనంతరం జగన్ మీడియాతో మాట్లాడారు. "మా ప్రభుత్వ హయాంలో కిలో పొగాకుకు సగటున రూ.289 ధర పలికింది. కొందరు రైతులు రూ.365 వరకు కూడా పొందారు. కానీ ఇప్పుడు ఈ ప్రభుత్వం వచ్చాక ధర రూ.236కు పడిపోయింది. పెట్టుబడి ఖర్చులు పెరుగుతుంటే, గిట్టుబాటు ధర తగ్గిపోవడంతో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు" అని జగన్ అన్నారు. ప్రభుత్వం కేవలం 21 శాతం పంటను మాత్రమే కొనుగోలు చేసిందని, మిగిలిన పంట విషయంలో వ్యాపారులు, సిండికేట్లతో కుమ్మక్కై రైతులను దగా చేస్తోందని విమర్శించారు.గిట్టుబాటు ధర లేకపోవడంతో వెంకటేశ్వరరావు అనే రైతు ఆత్మహత్య చేసుకున్నాడని జగన్ వెల్లడించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు ప్రభుత్వ ప్రతినిధులు ఎవరూ వెళ్లకపోవడం దారుణమన్నారు. తమ హయాంలో అమలు చేసిన సున్నా వడ్డీ రుణాల పథకాన్ని, రైతు భరోసా కింద అదనంగా ఇచ్చే సహాయాన్ని రద్దు చేశారని, ఉచిత పంటల బీమాను కూడా ఎత్తివేశారని దుయ్యబట్టారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు.

# "బ్లాస్ట్ కాదు వేస్ట్"..

మొదటి పేజీ రువాయి

బుధవారం ఒక ప్రకటనలో ఆరోపించారు.2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై స్టాలిన్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "ప్రజలు దీన్ని ఒక 'బ్లాస్ట్' అనుకుంటే, ఇది 'వేస్ట్'గా తేలింది. ఇది గత 'ద్రవిడ మోడల్' ప్రభుత్వ బడ్జెట్‌కు రీమేక్ తప్ప మరొకటి కాదు" అని స్టాలిన్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. కొత్త ప్రభుత్వం నుంచి ప్రజలు భారీ ప్రకటనలు ఆశించారని, కానీ వారి ఆశలన్నీ అడియాసలయ్యాయని అన్నారు. "ఈ బడ్జెట్ బాంబులా పేలుతుందని అందరూ అనుకుంటే, చివరికి తుస్సుమన్న పటాసులా మారింది" అని ఆయన ఎద్దేవా చేశారు.

గత డీఎంకే ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలకే కొత్త రంగులు పులిమి, తమవిగా ప్రచారం చేసుకుంటున్నారని ఆక్షేపించారు.రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, విద్యుత్ బిల్లుల గందరగోళం, పెరుగుతున్న నిత్యావసరాల ధరలు వంటి ప్రధాన సమస్యలను బడ్జెట్‌లో ఏమాత్రం ప్రస్తావించలేదని స్టాలిన్ మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో టీవీకే ఇచ్చిన ప్రధాన హామీల గురించి బడ్జెట్‌లో మౌనం వహించడంపై ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. "మహిళలకు నెలకు రూ.2,500, నిరుద్యోగ యువతకు రూ.4,000, ఏడాదికి ఆరు ఉచిత గ్యాస్ సిలిండర్లు, పంట రుణాల పూర్తి మాఫీ వంటి హామీల ఊసే లేదు" అని ఆయన గుర్తుచేశారు. రాష్ట్రానికి దీర్ఘకాలిక అభివృద్ధి ప్రణాళికను అందించడంలో ఈ బడ్జెట్ విఫలమైందని స్టాలిన్ దుయ్యబట్టారు.మరోవైపు, ప్రతిపక్ష నేత, మాజీ ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ కూడా బడ్జెట్‌పై విమర్శలు గుప్పించారు. గత డీఎంకే ప్రభుత్వం ప్రారంభించిన అనేక పథకాల పేర్లను మార్చి, టీవీకే ప్రభుత్వం తమవిగా చెప్పుకుంటోందని ఆయన ఆరోపించారు. చెన్నైలోని సెక్రటేరియట్‌లో బడ్జెట్ ప్రసంగం అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. కొత్త పథకాలను తీసుకురాకుండా, పాతవాటినే కొత్త కార్యక్రమాలుగా చూపే ప్రయత్నం జరిగిందని విమర్శించారు. ప్రభుత్వం నెరవేర్చని హామీలపై అసెంబ్లీలో నిలదీస్తామని ఉదయనిధి స్పష్టం చేశారు.ఈ సందర్భంగా, తంజావూరులో నటి త్రిషకు సంబంధించి చేసిన వ్యాఖ్యల కేసులో మంగళవారం పోలీసులు తనను అదుపులోకి తీసుకోవడాన్ని ఉదయనిధి ప్రస్తావించారు. బడ్జెట్ సమావేశాలకు ముందు ప్రతిపక్ష నేతగా ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా అడ్డుకునేందుకే తనపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని డీఎంకే ఆరోపిస్తోంది. టీవీకే ప్రభుత్వం తొలి బడ్జెట్ ప్రవేశపెట్టిన కొద్ది గంటల్లోనే డీఎంకే నేతల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తడంతో, తమిళనాడు రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి.

# చంద్రబాబుతో రేవంత్ కుమ్మక్కయ్యారా?

మొదటి పేజీ రువాయి

కర్ణాటకలో జరిగిన ముగ్గురు ముఖ్యమంత్రుల భేటీ అనంతరం సమ్మక్క-సారక్క (సమ్మక్క సాగర్) ప్రాజెక్టుకు చెందిన తెలంగాణ వాటా నీళ్లను ఆంధ్రప్రదేశ్‌కు దారాదత్తం చేసేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధపడిందంటూ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన... తెలంగాణ ప్రజలకు సంబంధించిన అత్యంత కీలకమైన నీటి హక్కులపై కాంగ్రెస్ ప్రభుత్వం మౌనం వహించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.కర్ణాటకలో ఏపీ, తెలంగాణ, కర్ణాటక సీఎంల సమావేశం, తుంగభద్ర గేట్ల ప్రారంభోత్సవం తర్వాత సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు సంబంధించి మన రాష్ట్రానికి చెందిన 47 టీఎంసీల వాటాను ఏపీ కోసం వదులుకోవడానికి సిద్ధపడ్డారనే వార్తలు నెట్టింట వ్యాపిస్తున్నాయని... దీనిపై సీఎం రేవంత్ రెడ్డి నోరు విప్పాలని డిమాండ్ చేశారు. గోదావరి నదీ యాజమాన్య బోర్డు అజెండాలో సమ్మక్క సాగర్‌కు 47 టీఎంసీలు కేటాయించే ప్రసక్తే లేదని ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసినా, ఈ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కనీసం స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోందని మండిపడ్డారు.తమ కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే సమ్మక్క సాగర్ 47 టీఎంసీల ప్రాజెక్టుకు అవసరమైన అన్ని రకాల కేంద్ర అనుమతులు తీసుకొచ్చామని హరీశ్ రావు గుర్తుచేశారు. ఆఖరికి ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సొంత నియోజకవర్గానికి కూడా ఫలాలను అందించే ఈ నీటి కేటాయింపులను కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా వదులుకుంటుందని ప్రశ్నించారు.చంద్రబాబు మళ్లీ తెలంగాణ ప్రజల నోటికాడి ముద్దను లాక్కునేందుకు కుట్రలు పన్నుతున్నారని, తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకునేలా కేంద్రానికి లేఖలు రాయడమే కాకుండా బోర్డు సమావేశాల్లో పాత అనుమతులను రద్దు చేయాలని ఒత్తిడి తెస్తున్నారని మండిపడ్డారు. పోరాటాలతో సాధించుకున్న తెలంగాణకు నీటి విషయంలో అన్యాయం జరిగితే సహించేది లేదని, జాగ్రత్తగా ఉండాలని చంద్రబాబును ఈ సందర్భంగా హెచ్చరించారు.

# మోదీ వీడియో తొలగింపు అంశం

మొదటి పేజీ రువాయి

దేశంలో ఇటీవల చోటుచేసుకున్న ప్రధాని నరేంద్ర మోదీ ఫేస్‌బుక్ పోస్టు తొలగింపు వివాదం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం, మెటా సంస్థ మధ్య కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ చిన్నారుల లైంగిక దుర్వినియోగానికి సంబంధించిన కంటెంట్ (సీఎస్ఏఎం), డీప్‌ఫేక్‌లు, అలాగే ప్లాట్‌ఫామ్ నిర్వహణలో జరిగిన పొరపాట్లపై క్షమాపణలు తెలిపినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. మెటా గ్లోబల్ బృందం బుధవారం కేంద్ర సమాచార సాంకేతిక శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సమావేశమై పలు కీలక అంశాలపై చర్చించింది.ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం, ఆ సమావేశంలో మెటా బృందానికి భారత చట్టాల ప్రకారం సోషల్ మీడియా సంస్థల బాధ్యతలను స్పష్టంగా వివరించారు. కంటెంట్‌ను ఎవరికీ చూపించాలనే విషయంలో మెటా స్వయంగా నిర్ణయాలు తీసుకుంటున్నందున, తమను పూర్తిగా ఇంటర్మీడియరీగా పరిగణించలేమని ప్రభుత్వం స్పష్టం చేసినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో సమాచార సాంకేతిక చట్టంలోని 'సేఫ్ హార్బర్' రక్షణ వర్తించదని కూడా ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.

అలాంటి చర్యలపై విచారం

సమావేశంలో మెటా ప్రతినిధులు కొన్ని రకాల కంటెంట్‌ను ప్రోత్సహించేందుకు భారీగా నిధులు ఖర్చు చేసిన విషయాన్ని అంగీకరించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అలాంటి చర్యలపై విచారం వ్యక్తం చేస్తూ, జరిగిన పొరపాట్లకు క్షమాపణలు చెప్పినట్లు సమాచారం. మెటా గ్లోబల్ అఫైర్స్ అధికారి జోయెల్ కాప్లన్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. అనంతరం వారు ఐటీ శాఖ కార్యదర్శి ఎస్. కృష్ణన్‌తో కూడా ప్రత్యేకంగా సమావేశమయ్యారు.ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ యువతను ఉద్దేశించి చేసిన వీడియో సందేశం ఫేస్‌బుక్‌లో కొంతసేపు అందుబాటులో లేకపోవడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. పేపర్ లీకులపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రధాని పేర్కొన్న ఆ పోస్టును మెటా తొలుత తొలగించి, అనంతరం తిరిగి పునరుద్ధరించింది. దీనిని సాంకేతిక లోపంగా మెటా వివరణ ఇచ్చినా, ఆ వివరణ సంతృప్తికరంగా లేదని కేంద్ర ఎలక్ట్రానిక్స్ మరియు ఐటీ మంత్రిత్వ శాఖ అభిప్రాయపడింది.

# 'తుమ్మిడిహెట్టి' అంశంపై మహారాష్ట్రతో చర్చలకు జోక్యం చేసుకోండి

మొదటి పేజీ రువాయి

పుణెలోని సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ సెంటర్ అధ్యయనం నిర్వహించిందని కేంద్రమంత్రికి రేవంత్ రెడ్డి వివరించారు. 148 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మించినా, 152 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మించినా ముంపులో పెద్దగా తేడా ఉండదని సీడబ్ల్యూపీఆర్ఎస్ అధ్యయనం స్పష్టం చేసినట్లు తెలిపారు. ముంపులో కూడా 50 శాతం నదీ గర్భంలోనే ఉంటుందని కేంద్ర మంత్రి పాటిల్‌కు వివరించారు. 148 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మాణం చేపడితే గ్రావిటీ ద్వారా కావల్సినంత నీరు సరఫరా చేయలేమని, దానిని 152 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్రను ఒప్పించాలని కేంద్ర మంత్రి పాటిల్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

**త్వరగా సమావేశం ఏర్పాటు చేయండి**

తుమ్మిడిహెట్టి వద్ద 150 నుంచి 152 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మాణం చేపడితే గ్రావిటీ ద్వారానే నీటి సరఫరాకు అవకాశం ఉంటుందని కేంద్ర మంత్రికి రేవంత్ రెడ్డి తెలియజేశారు. గ్రావిటీ ద్వారా నీటి సరఫరాతో విద్యుత్ వినియోగం భారం ఉండదన్న సీఎం, బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్రను ఒప్పించాలని కోరారు. సాధ్యమైనంత త్వరగా తెలంగాణ, మహారాష్ట్రల మధ్య సమావేశం ఏర్పాటు చేయాలని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే పూర్తిగా వెనుకబడిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సాగు నీటి వసతి ఏర్పడుతుందని వివరించారు. ప్రధానమంత్రి కార్యాలయం నుంచి లేఖ అందిందని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్ సీఎం రేవంత్ రెడ్డికి తెలిపారు. ఈ అంశంపై మొదట కేంద్ర జల సంఘం ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి తెలంగాణ, మహారాష్ట్ర స్థాయి అధికారులతో చర్చల ప్రక్రియ ప్రారంభిస్తామని, ఆ తర్వాత తెలంగాణ, మహారాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రుల సమావేశం ఏర్పాటు చేస్తానని సీఆర్ పాటిల్ రేవంత్ రెడ్డికి తెలిపారు.అనంతరం కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూసేందర్ యాదవ్‌ను కలిసిన సీఎం రేవంత్ రెడ్డి పాలమూరు-రంగారెడ్డి, గౌరవెల్లి, సీతమ్మ సాగర్, డిండి ప్రాజెక్టులకు సత్వరమే పర్యావరణ అనుమతులు మంజూరు చేయాలని విన్నవించారు. కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పార్లమెంట్‌లో కలిశారు. ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో ఈ ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు వెంటనే మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం పాలమూరు ప్రాజెక్టుపై రూ.36,437 కోట్లు, డిండి ఎత్తిపోతలపై రూ.3,187 కోట్లు, సీతమ్మ సాగర్‌పై రూ.1,835 కోట్లు, గౌరవెల్లి ప్రాజెక్టుపై రూ.1,350 కోట్ల నిధులను వ్యయం చేసిందని కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్‌కు సీఎం వివరించారు.

# ప్రజా వ్యవస్థ భద్రతకు హైమాస్ట్ లైట్ల ఆవిష్కరణ

**సొంత నిధులతో హైమాస్ట్ లైట్లు ఆవిష్కరించిన మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి**

**భారీగా పాల్గొన్న స్థానిక ప్రజలు ప్రజాప్రతినిధులు**

**హైదరాబాద్ పల్స్, ఆగస్టు 05, షాద్నగర్ ప్రతినిధి:** కొత్తూరు మండలంలోని పలు గ్రామాపంచాయతీలలో హైమాస్ట్ లైట్ల వ్యవస్థీకరణ కార్యక్రమాలు ఘనంగా జరుగుతున్నాయి. కొత్తూరు మండల తాజా మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి తన సొంత నిధులతో పలు గ్రామపంచాయతీలలో కొత్త వెలుగులు ఆవిష్కరిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న పర్యావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని పాములు, తేళ్లు మరియు ఇతర క్రిమి కీటకాలు గ్రామాలలో బహిర్గతంగా తిరుగుతాయని దృష్టిలో పెట్టుకొని ఇలాంటి కార్యచరణాన్ని రూపు దాల్చినట్టు తెలిపారు. ఇందులో భాగంగా మల్లాపూర్ గ్రామపంచాయతీలోని ఎస్సీ కాలనీలో హైమాస్టలైట్లు ఘనంగా



ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి, మీనాక్షి దశరథ్ నాయక్, ఉప సర్పంచ్ లు రాములు గౌడ్, శంకర్ నాయక్, మాజీ సర్పంచ్ రవి నాయక్, కాట్న రాజు, వార్డు సభ్యులు పవిత్ర జయేందర్ రెడ్డి, స్వాతి రాజేష్, జార్జి రెడ్డి, వార్డ్ మెంబర్ రవి నాయక్ మాజీ పిఏసిఎస్ డైరెక్టర్ చిర్ర రాజు, చిర్ర సుధాకర్, చిర్ర



దర్శన్, మాజీ ఎంపిటిసి మోడీ దర్శన్, పెండ్లిమడుగు రాజు, కృష్ణ, శ్రీను, చిర్ర దర్శన్, మోహన్ నాయక్, దర్శన్, కృష్ణ, అనిల్, వంశీ, శ్రీను, శ్రీశైలం, జంగయ్య, శేఖర్ రెడ్డి, దయానంద రెడ్డి, భరత్ రెడ్డి, దామోదర్ రెడ్డి, పాపిరెడ్డి, భాను, పవన్, శ్రీను, రఘు మరియు మహిళలు గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి..

**డోర్నకల్ ఎమ్మెల్యేకు వి.బి.జి రామ్ ఉద్యోగుల వినతి**

హైదరాబాద్ పల్స్, ఆగస్టు 05, నరసింహులపేట : నర్సింహులపేట మండలంలో గ్రామీణాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఉపాధి హామీ వి.బి.జి రామ్ జీ ఉద్యోగులు తమ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా. జాటోత్ రాంచంద్రు నాయక్‌ను బుధవారం కలిసి వినతిపత్రం సమర్పించారు. ?ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ.. గత రెండు దశాబ్దాలుగా క్షేత్రస్థాయిలో తాము ఎంతో నిబద్ధతతో సేవలందిస్తున్నప్పటికీ, ఇప్పటివరకు ప్రభుత్వాలు తమ సేవలను క్రమబద్ధీకరించకపోవడం బాధాకరమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో తమ వంతు బాధ్యత నిర్వర్తిస్తున్నామని, కానీ తగిన వేతనాలు లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పే స్కేల్ అమలు ఉద్యోగులందరికీ వెంటనే పే స్కేల్ వర్తింపజేయాలి. నెలల తరబడి నిలిచిపోయిన వేతనాలను వెంటనే విడుదల చేయాలి. క్షేత్రస్థాయి సిబ్బందికి ఎలాంటి ముప్పు లేనివిధంగా పూర్తి స్థాయి ఉద్యోగ భద్రత కల్పించాలి. ?తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని ఉద్యోగులు హెచ్చరించారు.

**ఎమ్మెల్యే హామీ:**

ఉద్యోగుల నుంచి వినతిపత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే డా. జాటోత్ రాంచంద్రు నాయక్ సానుకూలంగా స్పందించారు. ఉపాధి హామీ ఉద్యోగుల సమస్యలు తన దృష్టికి వచ్చాయని, వారి



కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతు పూర్తి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వి.బి.జి రామ్ జీ ఉద్యోగులు టెక్నికల్ అసిస్టెంట్ నరేష్, సావిత్రి, శ్రీనివాస్, కంప్యూటర్ ఆపరేటర్ పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

**ఎమ్మెల్యే రామచంద్రూ నాయక్**

**హైదరాబాద్ పల్స్, ఆగస్టు 05, నర్సింహులపేట :** పల్లెల్లో అభివృద్ధి పనులను వేగవంతం చేసి, ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించేలా అధికారులు సమన్వయంతో బాధ్యతాయుతంగా పనిచేయాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్ అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మండల జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ శాఖల అభివృద్ధి కార్యక్రమాలు, గ్రామాల్లో అమలవుతున్న సంక్షేమ పథకాలు, ప్రజా సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలు తీరుపై శాఖల వారీగా సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సకాలంలో అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడం ప్రతి ప్రభుత్వ శాఖ ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజ సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించే చర్యలు చేపట్టాలని, అభివృద్ధి పనుల్లో జాప్యం లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. మండల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమిష్టిగా పనిచేసినప్పుడే ఆశించిన




ఫలితాలు సాధ్యమవుతాయని ఆయన అన్నారు. ఈ సమావేశంలో మండల ప్రజాప్రతినిధులు, ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యులు, మండల స్థాయి అధికారులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజపేట గురుకుల పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**విద్యార్థులకు ఆహార పదార్థాలు మెనూ ప్రకారం సరఫరా చేయాలి**

**నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత కాంట్రాక్టర్‌ను బ్లాక్‌లిస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకుంటాం**

**యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 05, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా, రాజపేట మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల మరియు కళాశాలను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి బుధవారం సందర్శించారు. గతంలో పర్యటన సందర్భంగా వచ్చినప్పుడు సూచించిన పెండింగ్ పనుల పురోగతిని పరిశీలించారు. హాస్టల్‌లో కిటికీల మరమ్మతులు, డోర్ల ఫిట్టింగ్, మెష్ అమరిక, గదుల్లో వర్షపు నీటి లీకేజీల నివారణ కోసం పైకప్పు ఫ్లాస్టింగ్ పనులను పరిశీలించి, ఇంకా మిగిలిన ఉన్న పనులను కూడా వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. హాస్టల్‌లోని కొన్ని టాయిలెట్లు బ్లాక్ అయి వినియోగానికి అనుకూలంగా లేవని గుర్తించి, సంబంధిత ఎస్‌ఈ, వెంటనే మరమ్మతులు చేపట్టి



పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, మెనూ ప్రకారం అందించాల్సిన గుడ్లు, చికెన్ వంటి ఆహార పదార్థాలు క్రమం తప్పకుండా అందడం లేదని విద్యార్థులు తెలియజేయడంతో కలెక్టర్ వెంటనే సంబంధిత కాంట్రాక్టర్‌తో మాట్లాడి ఒప్పందం ప్రకారం సరఫరా జరిగేలా చూడాలని, దీనిపై పాఠశాల ప్రిన్సిపాల్ ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని సూచించారు. సరఫరాలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత కాంట్రాక్టర్‌ను బ్లాక్‌లిస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం కలెక్టర్ తరగతి గదులను పరిశీలించారు, తరగతి గదులలో గోడలు మరియు పైకప్పుల నుంచి పెచ్చులు ఊడిపోతున్న వాటిని వెంటనే మరమ్మతు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని అన్ని గురుకుల కళాశాలలు మరియు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో చదువుతున్న ఇంటర్మీడియట్ విద్యార్థులకు జేఈఈ, నీట్ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేలా ప్రత్యేక శిక్షణ, అనుభవం కలిగిన లెక్చరర్ డాక్టర్ రాజును నియమిస్తున్నాను అని తెలిపారు. విద్యార్థులు ఉన్నత చదువులకు, నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## రాంచంద్ర పూరంలో శ్రీ కేతాకీ సంగమేశ్వర్ హోటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ, మాజీ ఎంపీటీసీ



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగష్టు 05, నారాయణ ఖేడ్ :** బుధవారం రోజు ఆర్సిపురంలో రాజేష్ ఏర్పాటు చేసిన శ్రీ కేతకి సంగమేశ్వర హోటలను పట్టభద్రులు అయినటువంటి ఎమ్మెల్సీ చిన్నమయిల అంజిరెడ్డి మనూర్ మండల్ మాజీ ఎంపీటీసీ రవీందర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం రవీందర్ మాట్లాడుతూ యువత అన్ని రంగాలలో ముందుండాలని పదిమందికి అన్నం పెట్టే విధంగా ఆర్.సి పురంలో అంచలంచలుగా ఈ కేతకి సంగమేశ్వర హోటల్ నిలవాలని కోరారు. యువత అనుకుంటే ఏదైనా సాధించగలరు అందుకనే యువత అనేక రంగంలో ముందుండాలని కోరారు. హోటల్ యజమాన్యం రాజేష్ ముఖ్య అతిథులను శాలతో సన్మానించాడు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అబ్బు అలీ శ్రీనివాసరావు మల్లారెడ్డి. శ్రీకాంత్ రెడ్డి. ధనలక్ష్మి ఆటో కాన్సల్టెన్సీ సైమన్. సురేష్ రెడ్డి చిలక రాములు సంతోష్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం వార్డు 56లో ఘనంగా గోరింటాకు మహోత్సవం

**డివిజన్ కౌన్సిలర్ కొమ్ము స్వప్నవేణు ఆధ్వర్యంలో ఏర్పాట్లు**


**ఆగష్టు 05, గోదావరిఖని, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వార్డ్ నెంబర్ 56లో ఘనంగా ఆషాడ మాస గోరింటాకు మహోత్సవ కార్యక్రమం ఘనంగా కొమ్ము స్వప్నవేణు ఆధ్వర్యంలో నిర్వహించారు.



ఆషాడ మాసలో గోరింటాకు మహిళలకు అత్యంత ప్రీతీ. ఈ మాసంలో వర్షాభావ ప్రభావం వల్ల క్రిమి కిటకాలు, చర్మ సమస్యలు ఏర్పడకుండా ఉండడానికి మహిళలు చేతులకు, కాళ్లకు గోరింటాకు పెట్టుకోవడం అనవాయితీ. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి గోరింటాకు మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా తయారు చేసిన గోరింటాకును పూజించి మహిళలందరికి చేతులకు గాజులు, గోరింటాకును ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ వార్డు నెంబర్ 56 కార్పొరేటర్ కొమ్ము స్వప్నవేణు, 56 వార్డు అధ్యక్షుడు, కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మల్కాజ్ గిరి జోనల్ కమిషనర్ కార్యాలయంలో బోనాల సందడి

**మహంకాళి బోనాల ఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీగణేష్**




**ఆగష్టు 05, మారెడ్పల్లి, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :** భాగ్యనగర్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ మారేడ్‌పల్లిలోని మల్కాజ్ గిరి జోనల్ కమిషనర్ కార్యాలయ ఆవరణలో ఉన్న శ్రీ దుర్గా ఎల్లమ్మ దేవస్థానంలో మహంకాళి బోనాల ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు. ప్రతి సంవత్సరం ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఈ బోనాల ఉత్సవాలను నిర్వహిస్తున్నామని యూనియన్ ప్రెసిడెంట్ శ్యామ్ రావు మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రకాశ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సిబ్బంది మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన నవోదయ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 05, సిద్దిపేట జిల్లా:** జవహర్ నవోదయ విద్యాలయ, వర్గల్, సిద్దిపేట జిల్లాలో బుధవారం నాడు నవోదయ విద్యాలయ సమితి 40 వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయని విద్యాలయ ప్రిన్సిపల్ ఇంచార్జ్ మోహన్ రాథోర్ తెలిపారు. 1985 ఆగస్టు 5వ తేదీన స్థాపించబడిన ఈ సంస్థ నేటితో 40 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా ఈ వ్యవస్థాపక దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా ఉన్న నవోదయ విద్యాలయాలన్నీ ఉత్సాహంగా మరియు ఉల్లాసపరితమైన వాతావరణంలో జరుపుకున్నాయి. వర్గల్, జవహర్ నవోదయ విద్యాలయాలో ఈ వ్యవస్థాపక దినోత్సవం మార్నింగ్ అసెంబ్లీలో ప్రారంభమైంది . దీప ప్రజ్వల అనంతరము నవోదయ విద్యాలయ లక్ష్యాలపై మరియు సంపూర్ణ వికాసం కై పాటుపడుతున్న ఈ విద్యాలయాల గురించి ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ విద్యార్థులు తమ ఉపన్యాసాల్లో చక్కగా వ్యక్త పరచారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా ఉన్న వివిధ జవహర్ నవోదయ విద్యాలయాల్లో చదువుకొని ఈరోజు ఉన్నత స్థానాల్లో రాణిస్తున్న వ్యక్తుల ఉదాహరణలు కూడా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా 8వ తరగతి విద్యార్థినిల నవోదయం నవోదయం అన్న నృత్య ప్రదర్శన ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. భౌతిక శాస్త్ర అధ్యాపకుడు ఎస్. ఆంజనేయులు మరియు సాంఘిక శాస్త్ర అధ్యాపకుడు జి. ఆంజనేయులు తమ ఉపన్యాసాల్లో నవోదయ విద్యాలయాల విశిష్టత గురించి చక్కగా వివరించారు. సాంఘిక శాస్త్ర



అధ్యాపకుడు జి. ఆంజనేయులు నవోదయ విద్యాలయ పూర్వ విద్యార్థియే. జి. ఆంజనేయులు 2008 నుంచి 2013 వరకు జవహర్ నవోదయ విద్యాలయ, వట్టెం, నాగర్ కర్నూల్ జిల్లాలో విద్యను అభ్యసించాడు. బుధవారం రోజు కాంట్రాక్ట్ టీచర్ గా జవహర్ నవోదయ విద్యాలయ, వర్గల్లో పనిచేస్తున్నాడు. ఒక విద్యార్థిగా మరియు ఒక అధ్యాపకుడిగా నవోదయ లోని తన అనుభవాన్ని సోదాహరణగా వివరించాడు. సుమారు 12 గంటల ప్రాంతంలో ఎంపీ హాల్లో ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయేతర సిబ్బందికి చిన్నచిన్న ఆటల పోటీలు 11 వ తరగతి మరియు 12వ తరగతి విద్యార్థి విద్యార్థినిలు నిర్వహించారు. ఈ ఆటల పోటీల్లో విద్యాలయ సిబ్బంది ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో జవహర్ నవోదయ విద్యాలయ, నిజాంసాగర్, కామారెడ్డి జిల్లాలో పదవీ విరమణ చేసిన తెలుగు అధ్యాపకుడు శ్రీ శంకరమంచి శ్యాంప్రసాద్ గైడెన్స్ అండ్ కౌన్సిలింగ్ అన్న సెషన్ ను నిర్వహించారు. తెలుగు భాష ప్రాముఖ్యత గురించి మరియు మాతృభాష ఆవశ్యకత గురించి ఆయన



ఎంతో విపులంగా చర్చించారు. నవోదయ విద్యాలయాల్లో నవోదయ లక్ష్యాలను నెరవేర్చుకుంటూ జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవడానికి ఉన్న అవకాశాల గురించి చాలా చక్కగా వివరించారు. చక్కటి పద్యాలు వల్ల వేస్తూ సమయానుకూలంగా చక్కటి ఉదాహరణలు ఇస్తూ ప్రేక్షకులను ఎంతో రంజింప చేశారు. ఇదే కార్యక్రమంలో జవహర్ నవోదయ విద్యాలయ, వర్గల్ పూర్వ విద్యార్థి అయిన డాక్టర్ సాయినాథ్ రెడ్డి పాల్గొన్నారు. నవోదయ విద్యాలయాల్లో చదువుకున్న విద్యార్థులందరూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దబడతారని ఆయన చెప్పారు. తన జీవితంలో విజయం సాధించడానికి కారణము తాను నవోదయ విద్యాలయాలో చదువుకోవడమే అని ఆయన ఈ సందర్భంగా నొక్కి వక్కాణించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన అన్ని కార్యక్రమాలకు వ్యాఖ్యాతగా తెలుగు అధ్యాపకుడు ఎం విజయకుమార్ వ్యవహరించారు. చివరి కార్యక్రమానికి సీఎం వి. శేషు గణిత అధ్యాపకుడు వందన సమర్పణ చేశారు.

# క్రీడలు నిత్యజీవితంలో భాగం కావాలి : ఎమ్మెల్యే జి.ఎం.ఆర్

**ఆరిజిన్ పాఠశాల వేదికగా సౌత్ జోన్--1 తైక్వాండో పోటీలు..**

**ఐదు రాష్ట్రాల నుండి 3000 మంది క్రీడాకారుల హాజరు..**

**పటాన్చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 05 :** క్రీడలు ప్రతి ఒక్కరి నిత్యజీవితంలో భాగం కావాలని.. శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బుధవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఆరిజిన్ పాఠశాలలో ఏర్పాటు చేసిన సీబీఎస్ఈ పాఠశాలల సౌత్ జోన్--1 తైక్వాండో పోటీలను ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి యువత మొబైల్ ఫోన్లు, సామాజిక మాధ్యమాలకే పరిమితం కాకుండా ప్రతిరోజూ కొంత సమయాన్ని క్రీడలకు కేటాయించాలని సూచించారు. క్రీడలు క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతో పాటు ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి దోహదపడతాయని పేర్కొన్నారు. పటాన్చెరు నియోజకవర్గంలో క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అవసరమైన క్రీడా మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. పటాన్చెరు మైత్రి మైదానం వేదికగా ఏడాది పొడవునా వివిధ క్రీడా అంశాలలో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు, యువకులు తమ ప్రతిభను వెలికితీసి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి పటాన్చెరు నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడాకారులకు అవసరమైన ప్రోత్సాహం అందించేందుకు ఎల్లప్పుడూ



అండగా ఉంటామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ఐదు రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు పోటీలలో పాల్గొనడం పట్ల అభినందనలు తెలిపారు. దక్షిణాది రాష్ట్రాల క్రీడలకు వేదికగా నిలిచిన ఆరిజిన్ పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో సీబీఎస్ఈ అబ్జర్వర్ దుర్రై, ఆల్ఫా స్పోర్ట్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ డైరెక్టర్లు వెంకటేష్, రాంబాబు, ఆరిజిన్ పాఠశాల చైర్మన్ ప్రమోద్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# డయల్ 100 కాదు, ఇక అన్ని ఎమర్జెన్సీ సేవలకు ఒకే నెంబర్ 112..!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 05, తెలంగాణ బ్యూరో :**
ఇక నుంచి అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 కి కాదు. కొత్త నెంబర్ కు ఫోన్ చేయాల్సి ఉంటుంది. అన్ని రకాల అత్యవసర సేవలను ఒకే నెంబర్ పరిధిలోకి తీసుకొచ్చారు. అంబులెన్స్, పోలీసు, అగ్నిమాపక సేవలు.. ఇకపై అన్నింటికీ ఒకే ఫోన్ నంబర్. అదే.. డయల్ 112. దీని ద్వారా ఎవరు ఏ ఆపదలో ఉన్నా.. ఈ నెంబర్ కు సమాచారం ఇవ్వటం ద్వారా వెంటనే కావాల్సిన సాయం పొందే అవకాశం ఉంటుంది. తెలంగాణలో ఇక నుంచి అన్ని రకాల ఎమర్జెన్సీ సేవలకు ఒకటే నెంబర్ అందుబాటులోకి వచ్చింది. ఇప్పటి వరకు ఫైర్, పోలీసు, అంబులెన్సులకు వేర్వేరుగా నెంబర్లు ఉండేవి. అయితే, ఇప్పుడు ఈ తరహా ఎమర్జెన్సీ సేవలన్నీ ఒకే నెంబర్ పరిధిలోకి తీసుకొచ్చారు. అన్ని అత్యవసర సేవల సమైక్య అనుసంధానం కోసం డీజీపీ సీవీ ఆనంద్ 'డయల్ 112' అత్యవసర సేవలను అధికారికంగా ప్రారంభించారు. "వన్ నేషన్ - వన్ ఎమర్జెన్సీ నంబర్" లక్ష్యంతో ఈ సేవలు అందుబాటులోకి వచ్చాయి. సాంకేతికతను జోడించి... ఎవరైనా సమస్యల్లో ఉన్నవారికి వెంటనే అందుబాటులోకి వచ్చే విధంగా రూపకల్పన చేసినట్లు వెల్లడించారు.

**తక్షణ సాయం అందించే విధంగా ఏర్పాట్లు:**
ఈ 112 వ్యవస్థను డ్రోన్‌లతో అనుసంధానించాలని నిర్ణయించారు. దీని ద్వారా ఫిర్యాదు వచ్చిన ప్రాంతం లో డ్రోన్ ద్వారా వెంటనే పర్యవేక్షణ.. సమాచారం పొందే అవకాశం కలుగుతుంది. కాగా, తెలంగాణ ఇంటెలిగెంట్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ సెంటర్ ద్వారా ఈ కాల్స్ అన్నీ నిరంతరం పర్యవేక్షించనున్నారు. నాన్-ఎమర్జెన్సీ మరియు స్పామ్ కాల్స్‌ను ఫిల్టర్ చేయడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్స్‌ను




వినియోగిస్తున్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు, గొడవలు, దోపిడీలు, వేధింపుల వంటి అత్యవసర పరిస్థితుల్లో ఈ నంబర్‌కు కాల్ చేస్తే వెంటనే సహాయం లభిస్తుందని అధికారులు చెబుతున్నారు. ఈ నంబర్‌కు కాల్ వచ్చిన వెంటనే కాలర్ లొకేషన్ సమాచారాన్ని సమీప పోలీసు బృందాలకు చేరవేయనున్నారు. అవసరమైతే ఇతర అత్యవసర స్పందన వ్యవస్థలతో అనుసంధానం చేస్తామని అధికారులు స్పష్టం చేసారు.

# తల్లీపాల వారోత్సవాలను ప్రారంభించిన చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్

**ప్రతి బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే.. 6 నెలల పాటు తల్లీపాలు తప్పనిసరి పిల్లలకు ఇవ్వాలి**

**పట్టణంలోని 35వ వార్డు మాటూరి బస్తీలో తల్లులకు అవగాహన సమావేశం**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 05, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** ప్రపంచ తల్లీపాల వారోత్సవాల సందర్భంగా భువనగిరి పట్టణంలోని 35వ వార్డు మాటూరి బస్తీలో మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ మహిళలతో ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ మాట్లాడుతూ... "తల్లి కడుపు నుండి పుట్టిన ప్రతి బిడ్డ ఆరోగ్యంగా ఎదగాలనేది మా ప్రభుత్వ సంకల్పం. అందుకు మొదటి మెట్టు తల్లీపాలు. పుట్టిన వెంటనే ఒక గంటలోపు తల్లీపాలు ఇవ్వడం వల్ల బిడ్డకు జీవితాంతం రోగనిరోధక శక్తి వస్తుంది. కనీసం 6 నెలల వరకు ఇతర ఆహారం ఏమీ ఇవ్వకుండా కేవలం తల్లీపాలు మాత్రమే ఇవ్వాలి" అని స్పష్టం చేశారు. "తల్లీపాలకు ప్రత్యామ్నాయం లేదు, సహజంగా లభించే అమృతం. 35వ వార్డు మహిళలందరూ ఈ విషయాన్ని తప్పనిసరిగా పాటించాలి" అని చైర్మన్ శ్రీవాణి రవికుమార్ పిలుపునిచ్చారు. ఆరోగ్యకరమైన భువనగిరిని నిర్మించడానికి తల్లీపాల వారోత్సవాల కార్యక్రమాన్ని ప్రతివార్డ్ లో విజయవంతం చేయాలని" అని అన్నారు. వారోత్సవాల్లో భాగంగా ఆశా వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది ఇంటింటికి వెళ్లి గర్భిణులు, బాలింతలకు కౌన్సెలింగ్ ఇవ్వాలని చైర్మన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో వార్డ్ మహిళలు, బాలింతలు, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ వీరశైవ జంగమ ధూప దీప నైవేద్య అర్చకుల ఆత్మీయ సమ్మేళనం





**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 05, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని యాత్రనివాస్ ప్రాంగణంలో తెలంగాణ వీరశైవ జంగమ ధూప దీప నైవేద్య అర్చకుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సదా నిరంజన్ సిద్ధాంతి, గొంగళ్ళ మఠం శివప్రసాద్ సిద్ధాంతి, మాట్లాడుతూ... దేవాదాయ ధర్మాదాయ శాఖ ద్వారా వీరశైవ జంగమ ధూప దీప నైవేద్య అర్చకులకు అందాల్సిన సంపూర్ణ సంక్షేమ పథకాలు అందేలా సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అర్చకుల సంక్షేమం, దేవాలయాల్లో సేవల నిర్వహణ, సామాజిక భద్రత, ఆర్థిక పరిరక్షణ, ప్రభుత్వ గుర్తింపు వంటి అంశాలపై పలువురు తమ అభిప్రాయాలను వెల్లడించారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వీరశైవ జంగమ ధూప దీప నైవేద్య అర్చకులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి సంఘటితంగా సమస్యల పరిష్కారం కోసం పోరాడాలని, ప్రభుత్వం దృష్టికి అర్చకుల న్యాయమైన డిమాండ్లను తీసుకెళ్లాలని సమావేశంలో సూచించారు. అర్చకుల అభివృద్ధికి చేపట్టాల్సిన కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై పలు సూచనలు, సలహాలు స్వీకరించి వాటిని అమలు చేసే దిశగా ముందుకు సాగాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో తిప్పయ్య స్వామి, పరమేశ్వర, సోమయ్య, తదితరులు రాష్ట్రంలోని నలుమూలల నుండి జంగమ అర్చకులు, తదితరులు, పాల్గొన్నారు.

# హిస్సోప్పు పెంతేకోస్తుల్ ప్రార్థన మందిరంలో ప్రత్యేక ప్రార్థన కూటములు.




**జహీరాబాద్, ఆగస్టు 05 హైదరాబాద్ పల్స్ న్యూస్:**
జహీరాబాద్ పట్టణంలోని తమ్మడ్ పల్లి భరత్ నగర్ లో గల హిస్సోపు పెంతేకోస్తుల్ ప్రార్థన మందిరంలో ప్రత్యేక ప్రార్థన కూటములు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రార్థన కూటములు ఈ నెల ఆగస్టు 15, 16 తేదీలలో శనివారం, ఆదివారం జరగనున్నాయి. శనివారం ఉదయం 10:30 గం. నుండి సాయంత్రం 6 గం. వరకు, ఆదివారం ఉదయం 10:30 గంటలకు ప్రార్థనలు జరుగుతాయని తెలిపారు. ఈ కూటములలో విజయవాడకు చెందిన వాక్యోపదేశకులు పాస్టర్ జాన్సన్ వాక్య సందేశం అందించనున్నారు. ఈ ప్రార్థన కూటములకు అందరికీ ప్రేమ పూర్వకంగా ఆహ్వానిస్తున్నామని , భక్తులు, విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొని దైవదీవెనలు పొందాలని పాస్టర్ ప్రసన్న కుమార్ మరియు సంఘ సభ్యులు కోరారు. వివరాలకు సెల్ నంబర్ : 93479 30060, 99637 44480 లలో సంప్రదించగలరు.

# మల్లాపురం అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 05, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్ట మండలం మల్లపురంలో తల్లిపాల వారోత్సవాలలో భాగంగా అంగన్వాడి టీచర్ జీడిమెట్ల మంజుల అధ్యక్షన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ మూల్యాంక హాజరై వారు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న గర్భిణీ స్త్రీలకు మరియు బాలింతలకు తల్లిపాలు పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రుపాలు ఇవ్వాలని ఆపరేషన్ తల్లి అయిన నార్మల్ డెలివరీ అయిన తల్లి గంటలోపు ముర్రుపాలు ఇవ్వాలని హాస్పిటల్ లో డెలివరీ అయినప్పుడు పక్కకు అత్త లేదా అమ్మ ఉంటారు కాబట్టి తల్లి ముర్రుపాలు కచ్చితంగా పిల్లలకు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ఏఎన్ఎం, లు చంద్రకళ, సునీత, ఆశా వర్కర్, నిమ్మల రేణుక, అంగన్వాడి ఆయా రాములమ్మ, మహిళలు కల్పన, ప్రత్యూష, నాగేశ్వరి, మల్లపురం గ్రామంలోని గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.

## సురక్షా కా తిరంగా కార్యక్రమంలో భాగంగా కావేరీ యూనివర్సిటీలో సైబర్ క్రైమ్ అవగాహన సదస్సు




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 05, సిద్దిపేట జిల్లా:**
"సురక్షా కా తిరంగా" కార్యక్రమంలో భాగంగా కావేరీ యూనివర్సిటీలో విద్యార్థులు, అధ్యాపకులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సైబర్ నేరాల నివారణ, ఆన్‌లైన్ మోసాల నుంచి రక్షణ, సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, డిజిటల్ భద్రత, సైబర్ నేరాలకు గురైనప్పుడు ఫిర్యాదు చేసే విధానం వంటి అంశాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి గజ్వేల్ రూరల్ సీఐ రవిరాజు, గౌరారం ఎస్ఐ ఆరోగ్యం, సైబర్ క్రైమ్ సీఐ దత్తాత్రేయ, మార్కుక్ ఎస్ఐ యునస్ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద లింకులు, ఫోన్ కాల్స్, ఓటీపీలు, బ్యాంకింగ్ వివరాలను ఎవరికీ వెల్లడించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కావేరీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రవీణ్ రావు, రిజిస్ట్రార్, వివిధ విభాగాల డీన్లు, అధ్యాపకులు, ఫ్యాకల్టీ సభ్యులు, పోలీసు అధికారులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సైబర్ భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, అప్రమత్తతతోనే సైబర్ నేరాలను నివారించవచ్చని అధికారులు పేర్కొన్నారు.

## యాదవుల సమస్యల పరిష్కారమే లక్ష్యం.. జాతీయ అధ్యక్షుడితో జిల్లా అధ్యక్షుడి కీలక భేటీ

**హైదరాబాద్ పల్స్, ఆగస్టు 05, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:**



భారత యాదవ సమితి జాతీయ అధ్యక్షులు దాసరి నాగేష్ యాదవ్‌ను మహబూబాబాద్ జిల్లా భారత యాదవ సమితి అధ్యక్షులు దాసరి నాని యాదవ్ హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లాలో యాదవ సామాజిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలు, పశుపోషకుల సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఎదురవుతున్న ఇబ్బందులు, సంఘ బలోపేతం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. జిల్లాలో భారత యాదవ సమితి కార్యకలాపాలను గ్రామ స్థాయి వరకు విస్తరించడం, యాదవుల హక్కుల పరిరక్షణ కోసం సమన్వయంతో ఉద్యమాలు చేపట్టడం, ప్రభుత్వ దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా దాసరి నాగేష్ యాదవ్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా యాదవుల సామాజిక, ఆర్థిక, విద్యా అభివృద్ధే సమితి ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లా యాదవుల సమస్యల పరిష్కారానికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. దాసరి నాని యాదవ్ మాట్లాడుతూ, జిల్లాలోని యాదవుల సమస్యలను జాతీయ అధ్యక్షుల దృష్టికి తీసుకెళ్లామని, వాటి పరిష్కారం కోసం త్వరలో కార్యాచరణ రూపొందించి ముందుకు సాగనున్నట్లు తెలిపారు.

## రేణికుంట అంగన్వాడి కేంద్రంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 05, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :**
యాదాద్రి భువనగిరి జిల్లా, రాజపేట మండలం రేణికుంట గ్రామంలో అంగన్వాడి 1,2 ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉపసర్పంచ్ బోళ్ల హర్షవర్ధన్ రెడ్డి, వార్డు సభ్యులు, హెల్త్ సూపర్వైజర్ విజయలక్ష్మి, మెయిల్ అసిస్టెంట్ ఉపేందర్, ఏఎన్ఎం కవిత, ఆశ వర్కర్ కరుణ, అంగన్వాడీ టీచర్లు బోళ్ళ దేవిక, తిరక్కవల్లూరి జ్యోతి మరియు గర్భిణీలు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ.. బిడ్డ పుట్టిన మొదటి గంటలోపే తల్లిపాలు ఇవ్వాలని ఆ పాలు బిడ్డకు మొదటి వాక్సిన్ గా పనిచేస్తాయని తెలియజేస్తూ బిడ్డకు ఆరు నెలలు వచ్చే వరకు కేవలం తల్లిపాలు ఇవ్వాలని అన్నారు. ఆరు నెలల తర్వాత తల్లిపాలు కొనసాగిస్తూ అదనపు ఆహారం ఇవ్వాలని అవగాహన కల్పించారు. తల్లి బిడ్డకు పాలు పట్టడం వల్ల భవిష్యత్తులో తల్లికి రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశం చాలా తక్కువగా ఉంటుందని అన్నారు. అలాగే బిడ్డకు పాలు పట్టినంత కాలం తర్వాత బిడ్డ కు ఎడంగా ఉండాలని అన్నారు. తదనంతరం ఆరు నెలలు నిండిన పాపకు అన్నప్రాసన చేయించడం జరిగింది.

## బోరంచ మిషన్ భగీరథ పంప్ హౌస్, ఎన్.ఎ.పి ఫిల్టర్ సెంటర్‌ను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 05, నారాయణ ఖేడ్ :**
నారాయణఖేడ్ నియోజకవర్గంలోని బోరంచ గ్రామంలో ఉన్న మిషన్ భగీరథ పంప్ హౌస్ మరియు ఎన్.ఎ.పి ఫిల్టర్ సెంటర్‌ను నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాట్లాడుతూ, మిషన్ భగీరథ వ్యవస్థను ప్రస్తుత ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. బోరంచలోని యన్ ఎ పి ఫిల్టర్ సెంటర్ సక్రమంగా పనిచేయకపోవడం వల్ల నీటి శుద్ధి జరగడం లేదని, దీంతో బోరంచ, పైడిపల్లి గ్రామాల ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందని దుస్థితి నెలకొందని అన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో పెద్దరెడ్డిపల్లి నుంచి నారాయణఖేడ్‌తో పాటు అనేక గ్రామాలకు అధికారులతో సమన్వయం చేసి ప్రతిరోజూ శుద్ధి చేసిన తాగునీటిని అందించామని గుర్తుచేశారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, స్థానిక ఎమ్మెల్యే వైఫల్యం వల్ల అదే వ్యవస్థ సక్రమంగా నిర్వహించబడక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. అలాగే, సింగూర్ జలాలను హైదరాబాద్‌కు తరలించడంపై దృష్టి పెట్టే బదులు, నారాయణఖేడ్ నియోజకవర్గానికి రావాల్సిన నీటి వాటాను రైతుల సాగునీటి కోసం అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో కలిసి ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. ఇతర ప్రాంతాలకు తాగునీరు అందుతున్నప్పటికీ, నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రజలకు తాగునీరు, సాగునీరు సకాలంలో అందకపోవడానికి స్థానిక ప్రజాప్రతినిధుల అసమర్థతే కారణమని ఆయన విమర్శించారు. అలాగే పోచమ్మ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు విషయంలో గతంలోనూ ఇప్పుడు ఉన్న ముగ్గురు నేతలే అప్పుడు ఇప్పుడు ఉన్న మంత్రి అప్పుడు మంత్రిగాని ఇప్పుడున్న ఎంపీ అప్పుడు ఎంపీగాని ఇప్పుడున్న ఎమ్మెల్యే తండ్రి అప్పుడు ఎమ్మెల్యేగా ఉండి ప్రాజెక్టు పేరుతో ప్రజలను మోసం చేశారు. ఇప్పుడూ ప్రాజెక్టు పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ నిధుల వినియోగంపై ప్రశ్నలు తలెత్తే విధంగా వ్యవహరిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఆరోపించారు. "ప్రజలపై, రైతులపై నిజమైన చిత్తశుద్ధి ఉంటే సింగూర్ నుంచి మన నియోజకవర్గానికి



రావాల్సిన నీటి వాటాను వెంటనే తీసుకురావాలి. మిషన్ భగీరథ పథకం విఫలమైందని చెప్పడం కాదు, దానిని సక్రమంగా నిర్వహించడంలో ప్రభుత్వం విఫలమైంది. గతంలో ఇదే పైప్‌లైన్ల ద్వారా ప్రతి గ్రామానికి స్వచ్ఛమైన తాగునీరు అందించాం. ఇప్పుడు ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు" అని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు విట్టల్ రావు పటేల్, సర్పంచ్ సంగారెడ్డి, మాజీ సర్పంచ్ పండరి, మాజీ ఎంపీటీసీ ముజామిల్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సేట్, ప్రశాంత్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.8 లక్షల విలువైన 290.00 క్వింటాళ్ల అనుమానిత పీడీఎస్ సన్నబియ్యం పట్టివేత


**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 05, సిద్దిపేట జిల్లా:**
బుధవారం రోజు ఉదయము మాకు వచ్చిన నమ్మదగిన సమాచారము మేరకు జె. ఆరోగ్యం, ఎస్.ఐ.పి గౌరారం తన సిబ్బందితో కలిసి పోలీస్ స్టేషన్ ముందు వాహన తనఖీ చేయుచుండగా ఒక లారీ నెం. జి.జె 03 బివి 9973 రాగా దానిని తనిఖీ చేయగా, అందులో ఫోర్టిఫైడ్ రైస్ కర్నెల్స్ కలిసిన అనుమానిత ప్రజా పంపిణీ వ్యవస్థ సన్నబియ్యం అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించినాము. వెంటనే సిద్దిపేట జిల్లా పౌర సరఫరాల శాఖ కార్యాలయంనకు సమాచారము ఇవ్వగా ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరాల శాఖ కార్యాలయంలో అసిస్టెంట్ సివిల్ సప్లైస్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న మేటపల్లి సాయి రవి రాగా అతని సమక్షంలో పంచనామా నిర్వహించబడింది. విచారణలో లారీ డ్రైవర్ దాసా రామ్‌దేవ్ హజాభాయ్ తెలిపిన వివరాల ప్రకారం, యజమాని పలాడి చింతన్న ఆదేశాల మేరకు హైదరాబాద్ నగరంలోని తుక్కుగూడ టోల్ ప్లాజా ఎగ్జిట్ నెం.15 నుండి కొద్ది దూరంలో ఉన్న గుర్తుతెలియని గోదాం నుండి బియ్యాన్ని లోడ్ చేసి అహ్మదాబాద్ (గుజరాత్ రాష్ట్రం) కు తరలిస్తున్నట్లు తెలిపాడు. అయితే బియ్యం యజమాని, సరుకు పంపిన వ్యక్తి లేదా లోడ్ చేసిన వారి వివరాలు తనకు తెలియవని పేర్కొన్నాడు. తనిఖీ సమయంలో డ్రైవర్ వద్ద ట్యాక్స్ ఇన్వాయిస్, కొనుగోలు బిల్లు, ఈ-వే బిల్, డెలివరీ చలాన్, స్టాక్ ట్రాన్స్‌ఫర్ చలాన్ లేదా ఇతర చట్టబద్ధ పత్రాలు ఏవీ లేకపోవడంతో, బియ్యం అక్రమంగా తరలిస్తున్నట్లు అనుమానం వ్యక్తమైంది. అనంతరం బియ్యం నమూనాలను సేకరించి, సీల్ చేసి పరీక్షల నిమిత్తం భద్రపరిచినాము. ఘటన స్థలంలో తగిన నిల్వ సౌకర్యం లేకపోవడంతో, స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని అందజా , 29,000 కిలో గ్రాములు (290.00క్వింటాళ్లు) పోలీసు బందోబస్తుతో మర్కూక్ మండలం, నర్సన్నపేట గ్రామంలోని శ్రీ రామాంజనేయ అగ్రో ఇండస్ట్రీస్ గోదాముకు తరలించి భద్రపరిచినాము. అనుమానిత పీడీఎస్




సన్నబియ్యం ఉన్నట్లు నిర్ధారించారు. ప్రాథమిక విచారణలో, ఈ బియ్యం అత్యావసర వస్తువుల చట్టం--1955 మరియు తెలంగాణ రాష్ట్ర ప్రజా పంపిణీ వ్యవస్థ (కంట్రోల్) ఆర్డర్--2016లోని నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా మళ్లించి, ఇతర రాష్ట్రానికి తరలించుచున్నట్లు డి.రవి రాజు, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, గజ్వేల్ రూరల్ సర్కిల్ గౌరారం, సిద్దిపేట కమిషనరేట్ తెలిపారు.

## మదర్సాల్లో వందేమాతరం ఆలపిస్తే ఆకాశమేమీ ఊడిపడదు.. కలకత్తా హైకోర్టు కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 05, సెంట్రల్ డెస్క్:**
మదర్సాల్లో వందేమాతరం గేయం పాడితే ఆకాశమేమీ ఊడిపడదు అని కలకత్తా హైకోర్టు వ్యాఖ్యానించింది. మదర్సాల్లో వందేమాతరం గేయంలోని మొత్తం ఆరు చరణాలను ఆలపించడాన్ని తప్పనిసరి చేస్తూ జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులను సవాలు చేస్తూ కలకత్తా హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. దీనిపై తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి తపబ్రత చక్రవర్తి, జస్టిస్ పార్థసారథి సేనలతో కూడిన ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేసింది. వేలాది క్రైస్తవ పాఠశాలల్లో విద్యార్థులందరూ ప్రార్థనలు చేస్తారని, ఇతర మతాల విద్యార్థులు దానిని ప్రశ్నించరని గుర్తుచేసింది. ఒకవేళ తమ మతానికి చెందని ఒక మంచి మాటను లేదా గేయాన్ని పలకడం వల్ల ఎవరూ తమ స్వమతాన్ని కోల్పోరని తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి పేర్కొన్నారు. "విద్యార్థులందరినీ దేవుడిని ప్రార్థించమని కోరే వేలాది క్రైస్తవ పాఠశాలలు ఉన్నాయి. అప్పుడు క్రైస్తవ మతానికి సంబంధించిన విషయాలను మాతో ఎందుకు చదివిస్తున్నారు..? అని ఒక నిర్దిష్ట వర్గానికి చెందిన విద్యార్థులు ఎప్పుడైనా ప్రశ్నించారా..? అలా చేస్తే ఆకాశమేమీ ఊడిపడదు కద. ఒకవేళ ఎవరైనా నన్ను ఈ రోజు నా మతానికి చెందని ఓ విషయాన్ని చెప్పమని అడిగితే ఏమవుతుంది..? అలా చెప్పినంత మాత్రాన నేను నా మతానికి చెందిన వ్యక్తిని కాకుండా పోతానా..? అంటూ ధర్మాసనం ప్రశ్నించింది. వందేమాతరం జాతీయ గేయంగా గుర్తింపు పొందినప్పటికీ.. మదర్సాల్లో



చదువుతున్న పిల్లలు దీనిని పాడడాన్ని తప్పనిసరి చేయలేమని పిటిషనర్ల తరఫు సీనియర్ న్యాయవాది వాదించారు. 'వందేమాతరం'లోని మొత్తం ఆరు చరణాలను పాడడాన్ని తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిందని పేర్కొన్నారు. ఇది ఎలా సాధ్యమని ప్రశ్నించారు. రాజ్యాంగాన్ని ఆమోదించినప్పుడు, ఎంతో చర్చ తర్వాత కేవలం రెండు చరణాలను మాత్రమే పాడాలని నిర్ణయించారని గుర్తు చేశారు. ఎవరైనా స్వచ్ఛందంగా పాడాలనుకుంటే ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపారు. కానీ దీన్ని బలవంతంగా రుద్దకూడదని వ్యాఖ్యానించారు. ఇది మత సామరస్యానికి భంగం కలిగిస్తుందని పేర్కొన్నారు. లివాదనలు విన్న ధర్మాసనం..లి ఈ ఉత్తర్వులను కచ్చితంగా అమలు చేయడానికి ఎవైనా చర్యలు తీసుకున్నారా..? అని ధర్మాసనం ప్రశ్నించింది. అయితే, ఇప్పటి వరకూ అలాంటి సాహసం చేయలేదని పిటిషనర్ల తరఫు సీనియర్ కౌన్సిల్ బదులిచ్చారు. దీంతో వందేమాతరం పాడలేదనే కారణంతో ఇప్పటివరకు ఎవరిపైనా ఎలాంటి కఠిన లేదా శిక్షాత్మక చర్యలు తీసుకోలేదని, కేవలం ఊహాజనిత భయాలతోనే ఈ పిటిషన్ దాఖలు చేశారని కోర్టు అభిప్రాయపడింది. ప్రభుత్వ ఉత్తర్వుపై తక్షణమే స్టే ఇచ్చేందుకు కలకత్తా హైకోర్టు నిరాకరించింది. దీనిపై పూర్తి నివేదిక సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను వాయిదా వేసింది.

హైదరాబాద్ పల్స్

# జన్మదినాన్ని సేవా దినోత్సవంగా మార్చిన మహమ్మద్ జానీమియా

**వందలాది యువకుల సమక్షంలో ఘన వేడుకలు..**

**250 మంది మానసిక అనాధలకు పండ్ల పంపిణీ**

**హైదరాబాద్ పల్స్, ఆగస్టు 05, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి :**
మహబూబాబాద్ జిల్లా మైనార్టీ నాయకుడు మహమ్మద్ జానీమియా తన 41వ జన్మదినాన్ని వేడుకలకు మాత్రమే పరిమితం చేయకుండా సామాజిక సేవకు అంకితం చేసి ఆదర్శంగా నిలిచారు. బుధవారం నిర్వహించిన జన్మదిన కార్యక్రమాలు డోర్నకల్ మండల కేంద్రం నుంచి ఖమ్మం నగరం వరకు అత్యంత ఘనంగా సాగాయి. అభిమానులు, మిత్రులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా డోర్నకల్ మండల కేంద్రంలో మిత్రులు, అభిమానులతో కలిసి మహమ్మద్ జానీమియా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు సామాజిక, రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అనంతరం ఖమ్మం నగరంలోని పెవిలియన్ గ్రౌండ్‌లో డోర్నకల్ మండలం ముస్లిం యువ నాయకుడు షేక్ జానీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. సుమారు వంద మంది యువకుల సమక్షంలో మరోసారి కేక్ కట్ చేసి జన్మదినాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు. యువతతో కలిసి ఆప్యాయంగా ముచ్చటిస్తూ వారి అభినందనలు స్వీకరించారు. జన్మదిన వేడుకల్లో భాగంగా ఖమ్మంలోని అన్నం ఫౌండేషన్‌ను సందర్శించిన మహమ్మద్ జానీమియా అక్కడ ఆశ్రయం పొందుతున్న సుమారు 250 మంది మానసిక అనాధలకు పండ్లు పంపిణీ చేశారు. వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని, వారితో కొంతసేపు ఆప్యాయంగా గడిపారు. అనాధలతో కలిసి మాట్లాడటం, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపేలా ప్రోత్సహించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా మహమ్మద్ జానీమియా మాట్లాడుతూ, జన్మదిన వేడుకలు కేవలం సంబరాలకే పరిమితం కాకుండా సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలతో జరుపుకుంటే నిజమైన ఆనందం లభిస్తుందని అన్నారు. ఆపన్నులు, అనాధలు, నిరుపేదలకు తోడుగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక



బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో మైనార్టీ నాయకులు, ముస్లిం యువకులు, సామాజిక కార్యకర్తలు, అభిమానులు, మిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహమ్మద్ జానీమియాకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సేవా కార్యక్రమాలతో కూడిన ఈ జన్మదిన వేడుకలు అందరి ప్రశంసలు అందుకున్నాయి.

# జవహర్ నగర్ డంప్ యార్డుపై కేంద్రానికి ఫిర్యాదు చేశా : ఎంపీ ఈటల

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 05, మల్కాజ్‌గిరి :**
జవహర్ నగర్ ప్రజల ఊపిరి తీసేలా ఏర్పడిన డంప్ యార్డ్‌పై కేంద్రానికి ఫిర్యాదు చేసినట్లు మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు. గుట్టలు గుట్టలుగా పేరుకుపోయిన చెత్తను రీసైకిల్ చేయాలని విజ్ఞప్తి చేసినట్లు ఆయన పేర్కొన్నారు. పార్లమెంట్ ప్రాంగణంలో ఎంపీ ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్ జనాభా 30 లక్షల మంది ఉన్నప్పుడు ఏర్పాటు చేసింది జవహర్ నగర్ డంపుయార్డ్. ఇప్పుడు రెండు కోట్ల మంది జనాభాకు కూడా అక్కడ ఒక్కదగ్గరే చెత్త వేస్తున్నారు. ?గుట్టలుగా పేరుకుపోయిన చెత్త వల్ల 40 కిలోమీటర్ల పరిధిలో ఉన్న ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ?లక్షలమంది ఆరోగ్యం దెబ్బతిన్నది. సంపాదించినదంతా



హాస్పిటల్స్‌కి ఖర్చు చేయాల్సి వస్తుంది. ?ఈ విషయంపై కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌ని కలిశాను.. 10 వేల మెట్రిక్ టన్నుల చెత్త ఒక దగ్గర వేయడం శ్రేయస్కరం కాదని.. శాశ్వత పరిష్కారం చూపాలని కోరాను. ఒక్క కిలో చెత్త కూడా వేయకుండా చూడాలని కోరినట్లు ఎంపీ ఈటల తెలిపారు. ?వాయు, నీటి కాలుష్యం లేకుండా జీరో పొల్యూషన్‌తో చెత్తను రీసైకిల్ చేయించాలని విజ్ఞప్తి చేశాను. ?ఢిల్లీ లాంటి నగరంలో చెత్తను మేనేజ్ చేస్తున్నాము.. హైదరాబాద్‌లో కూడా ఆ పద్ధతులు అవలంబించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ?ఎలక్ట్రిసిటీ జనరేట్ స్టేషన్ ఉన్నా అది పని చేస్తుందో లేదో తెలియదు. పర్యవేక్షణ లేదు. దాని కెపాసిటీ 3500 మెట్రిక్ టన్నులు అయితే వచ్చేది 10 వేల మెట్రిక్ టన్నులు. ?నేను సుప్రీం కోర్టులో కేసు వేశాను. అప్పటి ఎంపీ రేవంత్ రెడ్డి కూడా కేసు వేశారు.. ఆయనే ఇప్పుడు సీఎం అయ్యారు అయినా ఫలితం లేకుండా పోయిందని ఈటల రాజేందర్ పేర్కొన్నారు

# బండి సంజయ్ నివాసానికి ఈటల.. ఫుల్ జోష్‌లో తెలంగాణ బీజేపీ శ్రేణులు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 05, తెలంగాణ బ్యూరో**: తెలంగాణ బీజేపీలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. కేంద్ర మంత్రి బండి సంజయ్ నివాసానికి ఎంపీ ఈటల రాంజేదర్ వెళ్లారు. ఇవాళ ఢిల్లీలో ఎంపీలు లక్ష్మణ్, కొండా విశ్వేశ్వర్ రెడ్డిలతో పాటు బండి నివాసానికి లంచ్ మీటింగ్ ఈటల వెళ్లారు. ఈ మీటింగ్?కు సంబంధిచిన ఫోటోలను సోషల్ మీడియాలో బండిసంజయ్ షేర్ చేశారు. మంచి సంభాషణలు, ఎప్పుడూ కొత్త ఆలోచనలకు దారి తీస్తాయంటూ ఎక్స్ లో పోస్టు చేశారు. పార్టీలో కీలక నేతలుగా ఉన్న బండి సంజయ్, ఈటల రాజేందర్ మధ్య విభేదాలు భగ్గుమంటున్నాయనే ప్రచారం జరుగుతున్న వేళ ఈ పరిణామం చోటు చేసుకోవడంతో టీబీజేపీ శ్రేణులు సంతోషం వ్యక్తం చేస్తున్నాయి.

**రంగంలోకి అధిష్టానం:**
తెలంగాణలో అధికారంలోకి రావాలనే పట్టుదలతో ఉన్న బీజేపీ అందుకు సంస్థాగతంగా ఉన్న అడ్డంకులను తొలుత పరిష్కరించుకోవడంపై ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలోనే రాష్ట్ర అగ్రనేతల మధ్య విభేదాలు పార్టీని బాగా డ్యామేజ్ చేస్తోందని గ్రహించిన జాతీయ నాయకత్వం నేతల మధ్య విభేదాలను తొలగించి అందరినీ ఒక తాటిపైకి తీసుకురావాలని ప్లాన్ చేస్తోంది. ముఖ్యంగా బండి సంజయ్ వర్సెస్ ఈటల రాజేందర్ మధ్య విభేదాలు చాపకింద నీరులా మారిందనే టాక్ పార్టీలో పెద్ద ఎత్తున వినిపించింది. దీంతో వీరిద్దరి మధ్య రాజీ కుదిర్చేందకు రంగంలోకి దిగిన బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి అభయ్ పాటిల్.. గత నెలలో ఈటల రాజేందర్, బండి సంజయ్‌తో సమావేశం నిర్వహించారు.

**మొన్న ఇక్కడ నేడు అక్కడ:**
ఎంపీ లక్ష్మణ్ నివాసం వేదికగా హైదరాబాద్?లో జరిగిన ఈ సమావేశంలో ఈటల, బండిక మధ్య సయోధ్య కుదిర్చారని తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకువచ్చే దిశగా కృషి చేయాలని




ఇద్దరు నేతలకు అభయ్ పాటిల్ దిశానిర్దేశం చేసినట్లు వార్తలు వచ్చాయి. అంతకు ముందు ఎడమొహం పెడమోహంతో ఉండే ఈ ఇద్దరు నేలు అభయ్ పాటిల్ తో భేటీ అనంతరం ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. ఈ మీటింగ్ జరిగి నెల రోజులు గడవకముందే ఈసారి ఢిల్లీ వేదికగా మరోసారి ఇరువురు నేతలు సమావేశం కావడం బీజేపీతో పాటు రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది.

# ప్రధాని మోడీకి జుకర్ బర్గ్ సారీ..!

# వీడియో డిలీట్ తో పాటు వీటిపై..!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 05, సెంట్రల్ బ్యూరో :**
కాక్రోచ్ జనతా పార్టీ ఆందోళనల సందర్భంగా జెన్ జీని ఉద్దేశించి ప్రధాని మోడీ చేసిన వీడియోను ఫేస్ బుక్ లో తాత్కాలికంగా డిలీట్ చేసి, తిరిగి పెట్టిన వ్యవహారంలో కేంద్రం ఆగ్రహంతో మెటా దిగొచ్చింది. మెటా సీఈవో మార్క్ జుకర్ బర్గ్ సారీ చెప్పాల్సిందేనని కేంద్రం పట్టుబట్టడంతో ఆయన ఇవాళ క్షమాపణలు చెప్పారు. ప్రధాని వీడియో డిలీట్ చేసిన వ్యవహారంతో పాటు మెటా ప్లాట్ ఫామ్స్ లో అభ్యంతర కంటెంట్ విషయంలోనూ ఆయన సారీ చెప్పినట్లు కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ప్రధాని మోడీ డిలీట్ తో పాటు చిన్న పిల్లలకు సంబంధించిన అభ్యంతరకర కంటెంట్ ను మెటా ప్లాట్ ఫామ్స్ పై అనుమతిస్తున్న వ్యవహారంపై క్షమాపణలు చెప్పాలని లేదంటే చర్యలకు సిద్ధం కావాలంటూ మార్క్ జుకర్ బర్గ్ కు పార్లమెంట్ కమిటీ మూడు రోజుల అల్టిమేటం ఇచ్చింది. అయితే ఈ వివాదాన్ని ఇంతటితో ముగించాలని భావించిన మెటా.. ముందుగా తమ ప్రతినిధుల్ని ఇవాళ ప్రభుత్వానికి వివరణ ఇచ్చేందుకు పంపింది. అనంతరం స్వయంగా జుకర్ బర్గ్ రాతపూర్వకంగా క్షమాపణ చెప్పినట్లు తెలుస్తోంది. కేంద్రంతో జరిగిన ఉన్నత స్థాయి చర్చల సందర్భంగా బాలల లైంగిక వేధింపుల సామగ్రి, డీప్‌ఫేక్ కంటెంట్ వ్యాప్తికి , కంపెనీ ప్లాట్‌ఫారమ్‌లను నిర్వహించడంలో ఉన్న లోపాలకు మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ క్షమాపణలు చెప్పారని తెలుస్తోంది. ఈ చర్చలలో మెటా జవాబుదారీతనం, కంటెంట్ నియంత్రణకు సంబంధించిన పలు అంశాలపై దృష్టి సారించినా, ప్రధాని మోడీ వీడియో తొలగింపు వ్యవహారంపై ప్రస్తావన రాలేదని తెలుస్తోంది. చర్చల్లో కంటెంట్ నియంత్రణలో జరిగిన



తప్పులను మెటా అంగీకరించింది. తమ ప్లాట్‌ఫారమ్‌లలో హానికరమైన కంటెంట్‌ను ఉంచుతున్న తీరుపై విచారం వ్యక్తం చేసింది. ఏ కంటెంట్‌ను విస్తృతంగా ప్రచారం చేసి వినియోగదారులకు చూపించాలో తమ అల్గారిథమ్‌లే నిర్ణయిస్తాయి కాబట్టి ఐటీ చట్టం కింద మధ్యవర్తులకు లభించే చట్టపరమైన రక్షణను మెటా పొందలేదని కూడా ప్రభుత్వ అధికారులు తెలిపారు

# ప్రణాళిక ప్రకారమే సంభాల్ హింస.. శాసనసభలో జ్యుడీషియల్ కమిషన్ నివేదిక

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 05, సెంట్రల్ డెస్క్ :**



2024 నవంబర్‌లో ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్‌లో చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలపై విచారణ జరిపిన జ్యుడీషియల్ కమిషన్ తన నివేదికను రాష్ట్ర శాసనసభ ముందు ఉంచింది. ఈ హింసాకాండ ముందస్తు ప్రణాళిక ప్రకారం జరిగిందని కమిషన్ నివేదిక స్పష్టం చేసింది. సర్వే సాకుతో ముస్లిం సమాజంలో తీవ్రస్థాయిలో అసత్య ప్రచారం, పుకార్లు వ్యాప్తి చేసి రెచ్చగొట్టారని నివేదికలో పేర్కొన్నారు. అంతేకాకుండా సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ జియా ఉర్ రెహ్మాన్ బార్క్, ఎస్పీ ఎమ్మెల్యే ఇక్బాల్ మహమూద్ కుమారుడు సుహైల్ ఇక్బాల్ ప్రజలను రెచ్చగొట్టే విధంగా ప్రసంగాలు చేశారని, వారి పాత్రపై కూడా కమిషన్ కీలక ఆధారాలను పొందుపరిచింది. ఈ హింసాత్మక ఘటనలో చోటుచేసుకున్న మరణాలకు పోలీసుల కాల్పులు కారణం కాదని నివేదిక స్పష్టతనిచ్చింది. అల్లరి మూకలే తుపాకులు ఉపయోగించారని, పోలీసుల వద్ద ఉన్న ఆయుధాలను దోచుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించారని కమిషన్ పేర్కొంది. ఈ నివేదిక వెలువడటంతో సంభాల్ హింసాకాండ వెనుక ఉన్న అసలు కుట్రదారులు, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడానికి చట్టపరమైన దారి సుగమమైంది.

# బోనాల నేపథ్యంలో షీ టీమ్స్ నిఘా.. 678 మంది పోకిరీల అరెస్ట్




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 05, సిటీ క్రైమ్ :** మహిళల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ హైదరాబాద్ షీ టీమ్స్ బోనాల పండుగ నేపథ్యంలో నిఘాను మరింత పెంచాయి. దేవాలయాలు, ఊరేగింపులు జరిగే ప్రాంతాలు, బస్టాప్‌లు, రద్దీ ప్రదేశాల్లో మఫ్టీలో గస్తీ నిర్వహిస్తూ ఆకతాయిల కదలికలను గుర్తించాయి. సికింద్రాబాద్ బోనాలతో పాటు నగరంలోని పలు ప్రాంతాల్లో జరిగిన పండుగ కార్యక్రమాల సందర్భంగా మహిళలు, బాలికలను వేధించిన 678 మంది పోకిరీలను షీ టీమ్స్ అదుపులోకి తీసుకున్నాయి. వారి అసభ్య ప్రవర్తనకు సంబంధించిన వీడియో ఆధారాలను సేకరించి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు ఉమెన్ సేఫ్టీ డీసీపీ లావణ్య తెలిపారు. అరెస్టు చేసిన వారిని న్యాయస్థానం ఎదుట హాజరుపరచగా, కొంతమందికి జైలు శిక్షతో పాటు జరిమానా విధించినట్లు వెల్లడించారు. వేధింపులకు సంబంధించి వివిధ మార్గాల ద్వారా మొత్తం 122 ఫిర్యాదులు అందాయని, వాటిపై వెంటనే స్పందించి చర్యలు తీసుకున్నామని డీసీపీ తెలిపారు. మహిళలు, యువతులు, విద్యార్థినులు తమపై జరిగే అసభ్యకర లేదా అవమానకర ఘటనలను మౌనంగా భరించకుండా షీ టీమ్స్‌కు సమాచారం ఇవ్వాలని ఆమె సూచించారు. ఫిర్యాదుదారుల వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. డయల్ 100, 112 లేదా 9490616555 నంబర్లకు సమాచారం అందిస్తే వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటామని డీసీపీ లావణ్య తెలిపారు.

# పిఎసిఎస్ సబ్ సెంటర్ మంజూరు చేయాలని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు వినతి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 05, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా, రాజపేట మండలం రఘునాథపురం గ్రామానికి పిఎసిఎస్ సబ్ సెంటర్ ను మంజూరు చేయాలని ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యని కలిసి వినతి పత్రం అందజేసిన రఘునాథపురం గ్రామ సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దాదాపు 12 కిలోమీటర్ల దూరంలో ఉన్న మండల కేంద్రానికి వెళ్లి యూరియా తీసుకురావాలంటే ఆటో కిరాయిలు చెల్లించాలంటే రైతులకు అదనపు భారం పడుతున్నందున దానికి పరిష్కారంగా పిఎసిఎస్ సబ్ సెంటర్ ను మంజూరు ఇప్పించి రైతులకు అదనపు ఖర్చులు తగ్గించేలా చూడాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేయడం జరిగిందని తెలిపారు. దాదాపు రాజపేట మండలంలో ఉన్న అన్ని రైతు వేదిక క్లస్టర్లలో పిఎసిఎస్ సబ్ సెంటర్లు మంజూరు చేయడం జరిగింది. కానీ రఘునాథపురం మేజర్ గ్రామపంచాయతీ అయినప్పటికీ మంజూరు చేయలేదు తక్షణమే మంజూరు చేసేలా ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలని వినతిపత్రం అందజేశామాని తెలిపారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే వెంటనే మంజూరు చేయిస్తానని మాట ఇవ్వడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు తుంగ అక్షయ్ కుమార్, డొంకన శైలజ భాస్కర్, తుంగ సతీష్, బిఆర్ఎస్ నాయకులు బింగి బాలరాజు, బొద్దుల వెంకటేశం, కటకం వెంకటేశం, కుందనపెల్లి నరసింహులు, నల్ల నగేష్, నల్ల పాండు, మేక ఐలయ్య, రాసూరి సత్తయ్య, కలకుంట్ల సంపత్, కర్రె నరేష్, బీదని శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

# గౌరయిపల్లి చేనేత సంఘం నూతన పాలకవర్గం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో ప్రమాణ స్వీకారం





**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 05, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా గౌరయిపల్లి గ్రామంలో నిర్వహించిన చేనేత సహకార సంఘం నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా గౌరయిపల్లి గ్రామ చేనేత సంఘం చైర్మన్‌గా శెట్టి ఉప్పలయ్య ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో, నూతన పాలకవర్గ సభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన చైర్మన్‌తో పాటు పాలకవర్గ సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేసి, సంఘ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ, తెలంగాణలో చేనేత రంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం, వారి జీవనోపాధి మెరుగుదల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని పేర్కొన్నారు.చేనేత సహకార సంఘాలు బలోపేతం కావడం ద్వారా నేయకారులకు ఉపాధి అవకాశాలు మరింత విస్తరిస్తాయని, సంఘాలు పారదర్శకంగా పనిచేసి సభ్యులందరికీ ప్రయోజనం చేకూరేలా కృషి చేయాలని సూచించారు. చేనేత వృత్తి తెలంగాణ సంస్కృతికి ప్రతీక అని, ఈ సంప్రదాయాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు.ప్రభుత్వం చేనేత రంగ అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తుందని, నేతకారులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, చేనేత సంఘ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, నేయకారులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సాక్షి రిపోర్టర్ దుగ్యాల రవికుమార్‌కు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నివాళి

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 05, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలానికి చెందిన సాక్షి రిపోర్టర్, ఆర్ఎంపీ వైద్యుడు దుగ్యాల రవికుమార్ అనారోగ్యంతో మృతి చెందడం పాత్రికేయ లోకంలో తీవ్ర విషాదాన్ని నింపింది. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రవికుమార్ నివాసానికి చేరుకుని ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా రవికుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంత్యక్రియల నిర్వహణ కోసం కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.దుగ్యాల రవికుమార్ ఎన్నో సంవత్సరాలుగా తుర్కపల్లి మండలంలో ప్రజా సమస్యలను నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకువస్తూ సాక్షి విలేకరిగా ప్రత్యేక గుర్తింపు పొందారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తన రచనల ద్వారా విశేష కృషి చేసి, పాత్రికేయ వృత్తిలో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు.ఆయన మృతి పట్ల పాత్రికేయులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, స్నేహితులు, అభిమానులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రవికుమార్ సేవలను స్మరించుకుంటూ పలువురు నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు.

# ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యం.....



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 05, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు పోలీస్ స్టేషన్ నూతన స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌ఓ)గా జి. ఉదయ్ కిరణ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఎస్‌హెచ్‌ఓగా పనిచేసిన డి. యాలాద్రి బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో ఉదయ్ కిరణ్ నియమితులయ్యారు.బాధ్యతలు చేపట్టిన అనంతరం పోలీసు అధికారులు, సిబ్బంది నూతన ఎస్‌హెచ్‌ఓకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ.. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు.నేరాల నియంత్రణతో పాటు ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా పనిచేస్తామని పేర్కొన్నారు. పోలీసు వ్యవస్థకు ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రముఖులు, గ్రామస్తులు నూతన ఎస్‌హెచ్‌ఓను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి సత్కరించారు.

# ఆపరేషన్ సింధూర్ ను ఆపాలని పాకిస్థాన్ వేడుకుంది : మాజీ సీ.డీ.ఎస్

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 05, సెంట్రల్ డెస్క్ :** రిటైర్డ్ చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ 'ఆపరేషన్ సింధూర్'కు సంబంధించిన ఒక ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నారు. 2025 మే 10 ఉదయం పాకిస్థాన్ కాల్పుల విరమణ కోసం సంప్రదించిందని, అయితే భారత్ ఉద్దేశపూర్వకంగానే తన స్పందనను ఆలస్యం చేసిందని ఆయన పేర్కొన్నారు.2025 మే 10 ఉదయం, 'ఆపరేషన్ సింధూర్' నేపథ్యంలో కలవరపడిన పాకిస్థాన్, డి.జి.ఎం.ఓ హాట్‌లైన్ ద్వారా భారత్‌ను సంప్రదించి తక్షణమే కాల్పుల విరమణను కోరింది. అయితే, మధ్యాహ్నం వరకు పాకిస్థాన్‌ను వేచి ఉండేలా చేయాలని భారత్ ఉద్దేశపూర్వకంగా నిర్ణయించుకుంది. రిటైర్డ్ చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్ తెలిపిన వివరాల ప్రకారం, పాకిస్థాన్‌పై భారత్ తలపెట్టిన దాడులలో సగం ఇంకా జరగాల్సి ఉండటమే ఇందుకు కారణం.

**ఒక మీడియా కార్యక్రమంలో మాట్లాడుతూ..**

సైనిక కార్యకలాపాలను నిలిపివేయడానికి అంగీకరించే



ముందే తమ సైనిక లక్ష్యాలను సాధించాలనే కృతనిశ్చయంతో భారత్ ఉందని జనరల్ అనిల్ చౌహాన్ నొక్కిచెప్పారు.ఆపరేషన్ సింధూర్ ప్రణాళిక, అమలులో కీలక పాత్ర పోషించిన మాజీ సీడీఎస్, పాక్ స్థావరాలపై తమ దాడులు ఆశించిన ఫలితాన్నిచ్చాయని, ఢిల్లీ మరింత ఉద్రిక్తతను పెంచుతుందనే భయంతో పాకిస్తాన్ కాల్పుల విరమణ కోరిందని పేర్కొన్నారు.మే 10న చర్చల కోసం పాకిస్థాన్ భారత్‌ను సంప్రదించడం తనకు అత్యంత ఆశ్చర్యం కలిగించిందని జనరల్ చౌహాన్ వెల్లడించారు. "అది ఆశ్చర్యకరమైన విషయం, ఎందుకంటే అంతకు ముందు రోజు, అంటే మే 9న, 48 గంటల్లోనే భారత్ సంగతి తేల్చేస్తామంటూ పాకిస్థాన్ నుంచి ప్రకటనలు వచ్చాయి" అని ఆయన పేర్కొన్నారు.అయితే, మే 9 రాత్రి నుండి మే 10 మధ్యాహ్నం వరకు, పాకిస్థాన్‌కు చెందిన 11 సైనిక స్థావరాలు, వైమానిక స్థావరాలపై భారత్ వరుస దాడులు జరిపింది. ఈ దాడుల్లో హ్యాంగర్లు, రాడార్ కేంద్రాలు, అనేక యుద్ధ విమానాలు దెబ్బతిన్నాయి.పాకిస్థాన్‌లోని ఏ సైనిక స్థావరం కూడా భారత సాయుధ దళాల పరిధికి అతీతం కాదనే స్పష్టమైన సందేశాన్ని పంపడమే తమ లక్ష్యమని జనరల్ చౌహాన్ నొక్కిచెప్పారు. యుద్ధరంగంలో తమ సొంత సామర్థ్యాలతో పాటు ప్రత్యర్థి వాస్తవ సామర్థ్యాలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండటం అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. సరిహద్దును దాటకుండానే భారత్ పాకిస్థాన్‌పై భారీ దాడులు నిర్వహించి, అక్కడి సైనిక స్థావరాలకు నష్టం కలిగించింది.

# స్కూల్ విద్యార్థినిని కిడ్నాప్ చేసి, అత్యాచారం..నిందితుడిని కొట్టి చంపిన గ్రామస్తులు.!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 05, సెంట్రల్ డెస్క్ :** జార్ఖండ్‌లోని ఛత్రా జిల్లాలో బాలికను అపహరించి, అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న 32 ఏళ్ల వ్యక్తి గ్రామస్తుల మూకదాడిలో మృతి చెందాడు. ఈ ఘటనకు సంబంధించి ఎనిమిది మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. స్థానికుల కథనం ప్రకారం.. నిందితుడు మొహమ్మద్ ఎమ్రోజ్ ఓ పాఠశాల విద్యార్థినిని కిడ్నాప్ చేసి, తన ఇంట్లోనే రెండు రోజుల పాటు బంధించాడు. బాలిక కుటుంబ సభ్యులు ఎంత వెతికినా ఆమె ఆచూకీ లభించలేదు. అయితే, మంగళవారం తెల్లవారుజామున ఆ మైనర్ బాలిక ఎలాగోలా ఇంటికి తిరిగి రావడంతో పరిస్థితి ఒక్కసారిగా ఉద్రిక్తతకు దారితీసింది. ఎమ్రోజ్ తనను బందీగా ఉంచి, చంపుతానని బెదిరించినట్లు బాలిక కుటుంబ సభ్యులకు తన ఆవేదనను వెల్లడించింది.బాలిక చెప్పిన వివరాలతో తీవ్ర ఆగ్రహానికి గురైన గ్రామస్తుల పెద్ద గుంపు, నిందితుడి ఇంటిని చుట్టుముట్టి అతడిపై దాడికి తెగబడ్డారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, తీవ్రంగా గాయపడిన ఎమ్రోజ్‌ను రక్షించి స్థానిక ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం వేరే ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో అతను మృతి చెందాడు. ఈ మూకదాడిలో ఎమ్రోజ్ తండ్రి సుల్తాన్ మియాన్ కూడా గాయపడినట్లు పోలీసులు తెలిపారు.ఈ ఘటనపై అధికారులు బాలికకు రక్షణ కల్పించి, నిబంధనల ప్రకారం వైద్య పరీక్షల ప్రక్రియను ప్రారంభించారు. అలాగే మృతి చెందిన వ్యక్తి కుటుంబ సభ్యుల నుంచి పోలీసులు అధికారికంగా స్టేట్‌మెంట్లు నమోదు చేసుకున్నారు. ఎమ్రోజ్‌పై గతంలోనూ ఇలాంటి నేర చరిత్ర ఉందని, 2023లోనూ అతడిపై అత్యాచారం కేసు నమోదై



జైలుకెళ్లినట్లు స్థానికులు చెబుతున్నారు. మైనర్ బాలికపై వచ్చిన ఆరోపణలపై చట్టపరమైన ప్రక్రియ ప్రకారం సమగ్రంగా దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ మూకదాడిలో పాల్గొన్న మిగతా నిందితులను గుర్తించి అరెస్ట్ చేసేందుకు ప్రత్యేక ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు.

# గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 05, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం గౌరాయిపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య విస్తృతంగా పర్యటించారు. గ్రామంలో ఉదయం మార్నింగ్ వాక్ నిర్వహిస్తూ ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తెలిపిన సమస్యలను శ్రద్ధగా విన్న ఆయన, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అనంతరం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. నాణ్యతతో పాటు నిర్ణీత గడువులోపు ఇళ్ల నిర్మాణం పూర్తయ్యేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రెండవ విడతలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆలేరు నియోజకవర్గానికి రెండవ విడతలో అత్యధికంగా ఇళ్ల మంజూరుకు ప్రత్యేకంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి, నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. గ్రామాభివృద్ధి



కోసం అవసరమైన రహదారులు, తాగునీటి సౌకర్యం, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తోందని తెలిపారు. తదుపరి గ్రామ చేనేత సంఘం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొని సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. చేనేత రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని, చేనేత కార్మికుల సంక్షేమానికి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.గౌరాయిపల్లి గ్రామంలో ఇప్పటికే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని



తెలిపారు. ఆలేరు నియోజకవర్గంలోని చెరువులను నీటితో నింపేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతోందని, గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఆలేరు నియోజకవర్గాన్ని తెలంగాణలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు సమష్టిగా పనిచేయాలని అధికారులు, ప్రజాప్రతినిధులకు సూచించారు. రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ఆలేరు నియోజకవర్గానికి ప్రాధాన్యం కల్పించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, ప్రతి అర్హ కుటుంబానికి సొంత ఇంటి కలను సాకారం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని బీర్ల ఐలయ్య స్పష్టం చేశారు.

# విద్యార్థులు క్రమశిక్షణ, లక్ష్యసాధనతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

### క్రమశిక్షణతో చదివి మంచి ఉత్తీర్ణులు కావాలి

### ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 05, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** ధైర్యం, క్రమశిక్షణ, లక్ష్యసాధనతో విద్యార్థులు చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆలేరు ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు.బుధవారం ఆలేరు పట్టణంలోని మహాత్మా జ్యోతిరావు పూలే పాఠశాలలో దిన శరణ్య సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం మరియు కెరీర్ గైడెన్స్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఘనంగా స్వాగతం పలికారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, ఆరు గ్యారంటీలను ప్రతిబింబించే విధంగా ప్రత్యేకంగా స్వాగత ఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ముఖ్యంగా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం, మెరుగైన వసతి,



ఆధునిక మౌలిక సదుపాయాలు, సాంకేతిక విద్య అందుబాటులోకి తీసుకువస్తూ వారి భవిష్యత్‌ను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు.విద్యార్థులు చిన్నప్పటి నుంచే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన కోసం కష్టపడి చదవాలని సూచించారు. విజయం సాధించాలంటే కేవలం ప్రతిభ మాత్రమే కాకుండా క్రమశిక్షణ, సమయపాలన, ఆత్మవిశ్వాసం, నిరంతర శ్రమ కూడా ఎంతో అవసరమని పేర్కొన్నారు. జీవితంలో ఎదురయ్యే ప్రతి సవాలును ధైర్యంగా ఎదుర్కొంటూ ముందుకు సాగితే ఏ రంగంలోనైనా అత్యున్నత విజయాలు సాధించవచ్చని అన్నారు.విద్య ద్వారానే వ్యక్తిత్వ వికాసం, సమాజంలో గౌరవం, గుర్తింపు లభిస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చూపే మార్గదర్శకత్వాన్ని సద్వినియోగం చేసుకుని మంచి పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. విద్యతో పాటు నైతిక విలువలు, సామాజిక బాధ్యత కూడా అలవర్చుకోవాలని హితవు పలికారు...అనంతరం ఇటీవల వివిధ పోటీ పరీక్షలు, విద్యా పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అభినందించి వారికి ప్రతిభా పురస్కారాలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. విద్యార్థులు మరింత ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో నిపుణులు విద్యార్థులకు ఉన్నత విద్య, పోటీ పరీక్షలు, ఉపాధి అవకాశాలు, కెరీర్ ఎంపికపై సమగ్ర అవగాహన కల్పించారు. విద్యార్థులు తమ అభిరుచి, సామర్థ్యాలకు అనుగుణంగా కెరీర్‌ను ఎంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో దిన శరణ్య సంస్థ ప్రతినిధులు, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలను అరికట్టడంలో పోలీస్ శాఖతో పాటు ప్రజల సహకారం చాలా అవసరం




**సైబర్ నేరాలపై ప్రజలకు సమగ్ర అవగాహన కల్పించాలి**

**జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్, మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 05, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** సమాచార సాంకేతికత పెరిగినకొద్దీ సైబర్ నేరాలు కూడా విజృంభిస్తున్న నేపథ్యంలో, ప్రజల్లో అవగాహన పెంచేందుకు జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్ ఆదేశాల మేరకు భువనగిరి పట్టణంలోని సుమంగళి ఫంక్షన్ హాల్ లో సైబర్ క్రైమ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ హాజరయ్యారు. సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ మాట్లాడుతూ... "నేడు యువత నుండి పెద్దల వరకు ప్రతి ఒక్కరూ మొబైల్, ఇంటర్నెట్ వాడుతున్నారు. ఈ క్రమంలో సైబర్ మోసాలకు గురవుతున్నారు. లోన్ యాప్ లు, పార్సిల్ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్, పెట్టుబడుల పేరుతో మోసాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. కాబట్టి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. అనుమానాస్పద కాల్స్ వస్తే వెంటనే కట్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలి" అని సూచించారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ప్రతి వార్డులో, కాలనీలలో కూడా నిర్వహించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అక్షాంష్ యాదవ్ మాట్లాడుతూ... "సైబర్ నేరాలు చాలా వేగంగా పెరుగుతున్నాయి. ముఖ్యంగా వ్యాపారస్తులు, మహిళలు, విద్యార్థులు ఈ మోసాలకు గురవుతున్నారు. ఎవరికీ ఓటిపి, సివివి, బ్యాంక్ వివరాలు, ఆధార్ నెంబర్ ఫోన్ లో చెప్పవద్దు. తెలియని లింక్ లను క్లిక్ చేయవద్దు. సోషల్ మీడియాలో వచ్చే పెట్టుబడి ఆఫర్లను నమ్మవద్దు. ఏమైనా మోసం జరిగితే భయపడకుండా వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలి లేదా http://www.cybercrime.gov.in లో ఫిర్యాదు చేయాలి. సైబర్ నేరాలను అరికట్టడంలో పోలీస్ శాఖతో పాటు ప్రజల సహకారం చాలా అవసరం" అని వివరించారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి మెంబర్ తంగళ్లపల్లి రవికుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవైస్ చిస్తి, డిఎస్పి రవీందర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, పెద్ద సంఖ్యలో వ్యాపారస్తులు, పట్టణ ప్రముఖులు, విద్యార్థులు, వివిధ సంఘాల నాయకులు, మహిళలు, యువతబి తదితరులు పాల్గొన్నారు. సదస్సు చివరలో హాజరైన వారందరికీ సైబర్ నేరాలపై అవగాహన కరపత్రాలను పంపిణీ చేశారు. సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను పోలీస్ సిబ్బంది వివరించారు. ఈ

# ఆలేరు మున్సిపాలిటీలో తైబజార్ వేలం పాట ఆలోచనను విరమించుకోవాలి

**ఆలేరు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన సిపిఎం నాయకులు**

**మోరీగాడి రమేష్ సిపిఎం పట్టణ నాయకులు**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 05, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మున్సిపాలిటీ పాలకవర్గం గత వారంలో జరిగిన సమావేశంలో ప్రజలకు భారమైనటువంటి కొన్ని నిర్ణయాలు తీసుకోవడాన్ని సిపిఎం పార్టీ వ్యతిరేకిస్తూ బుధవారం రోజు మున్సిపల్ కార్యాలయం ముందు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోరీగాడి రమేష్ మాట్లాడుతూ... ఆలేరు మున్సిపాలిటీ పాలకవర్గం సమావేశంలో పట్టణంలో కచ్చ కాలువలు తీయడం కోసం అదేవిధంగా మోరీలు నుండి మురుగును తీయడం కోసం జెసిబి ని కొనుగోలు చేయాలని అదే విధంగా ఆలేరు మున్సిపాలిటీలో తైబజార్ వేలం వేసి తోపుడు బండ్లు ఫుట్ పాత్ వ్యాపారులు ద్విచక్ర వాహనాలపై కూరగాయలు లాంటి వస్తువులు అమ్ముకునే వారి నుండి డబ్బులు వసూలు చేయాలని నిర్ణయించడం మానుకోవాలని వారు అన్నారు ఆలేరు మున్సిపాలిటీకి ఆదాయం పెంచుకునే మార్గాలు అనేకం ఉన్నప్పటికీ అధికారులు మున్సిపాలిటీకి ఆదాయం వచ్చే అంశాలను విడిచి పేదలపై భారం పడే విధంగా వేలంపాట నిర్వహించాలని చూడడాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. ఆలేరులో ఉన్నటువంటి ప్రైవేటు పాఠశాలలు, ఫంక్షన్ హాల్స్ లో మున్సిపల్ చట్టానికి అనుగుణంగా పన్నులు వసూలు చేస్తే లక్షలాది రూపాయల ఆదాయం పెరుగుతుందని అలా కాకుండా పేదలపై భారం పడేవిధంగా ఆలోచనలను విరమించుకోవాలి అని అన్నారు. గత కొన్ని రోజులుగా అనేక వివాదాలకు కారణమైన ఒక ప్రైవేట్ స్కూలు విషయంలో ఉన్నతాధికారుల కల్పించుకొని కొలతలు వేసి పన్నులు వసూలు చేయడం వలన ఒక్క ప్రైవేట్ స్కూల్ నుండి 2 లక్షల రూపాయల ఆదాయం మున్సిపాలిటీకి పెరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అంతేకాకుండా ఆలేరు మున్సిపాలిటీ ఏర్పడినప్పుడు అప్పటివరకు పనులు కడుతున్నటువంటి అన్ని ఇండ్లను ఆన్లైన్ చేయడంలో మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్ల వందలాది ఇండ్లు



ఆన్లైన్ ఎక్కకపోవడం వల్ల పన్నులు కట్టలేని పరిస్థితిలో ఉన్నారని ఆలేరు పట్టణంలో దాదాపుగా 150 నుండి 200 ఇండ్లకు పన్నులు రావడం లేదని ఇంటి యజమానులు క్రయవిక్రయాల కోసం అనేకమైన అవస్థలు పడుతున్నారని 20 సంవత్సరాలుగా పన్ను కడుతున్నాం మా ఇల్లు మున్సిపాలిటీలో ఎక్కించమని అధికారులను కోరినప్పటికీ కూడా అధికారులు స్పందించడం లేదని అధికారుల నిర్లక్ష్యం వల్ల మున్సిపాలిటీకి వచ్చే ఆదాయాన్ని గండిపడుతుందని అన్నారు. అదేవిధంగా ఆలేరు మున్సిపాలిటీకి కచ్చ కాలవలు తీయడం కోసం అదేవిధంగా మురుగు కాలువలను శుభ్రం చేయడం కోసం జెసిబి కొనుగోలు చేయడం ప్రజలపై భారం పడుతుందని ఈ ఆలోచన వెంటనే విరమించుకోవాలని అన్నారు. దాదాపు 50 లక్షల రూపాయలు జెసిబికి రచించడం వలన ఆలేరు మున్సిపాలిటీలో ఎన్ని వందల మీటర్ల కచ్చా కాలువ ఉంది ఎన్ని మీటర్ల మోరిలు జెసిబితో పూడిక తీయడం కోసం అణువుగా ఉన్నాయో మున్సిపల్ కమిషనర్ ఒకసారి పరిశీల చేయాలని అన్నారు. ఆలేరు మెయిన్ రోడ్డుపై దుమ్ము ధూళి తో దాదాపుగా 2, 3, 4, 5, 6 వార్డుల ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని షాపుల సముదాయంలో దుమ్ము వచ్చి అనేకమైనటువంటి ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని దాని పరిష్కారం కోసం మెయిన్ రోడ్డు పై ఇరువైపులా ఫుట్పాత్ ఏర్పాటు చేసి బీటీ రోడ్డు వేయాలని అప్పుడు మెయిన్ రోడ్డు పైన దుమ్ము రాకుండా ఉంటుందని అదేవిధంగా వర్షాకాలంలో నీరు నిలబడడం వలన మెయిన్ రోడ్డు అనేక చోట్ల చెరువును తలపిస్తుందని దీనికి శాశ్వత పరిష్కారంగా ఇరువైపులా ఫుట్పాత్ ఏర్పాటు చేసి బీటీ రోడ్డు వేయాలని వారి డిమాండ్ చేశారు ఆలేరు మున్సిపాలిటీ ఏర్పడినప్పటి నుండి మౌలిక వసతులు కల్పించడంలో ఘోరంగా విఫలమై ఉందని మున్సిపాలిటీలో ఉన్న డబ్బులు మొదటి ప్రాధాన్యత మౌలిక వసతులు కల్పన మురుగు కాలువలు సిసి రోడ్లు లాంటి వాటికి ఉపయోగించాలని రెండో ప్రాధాన్యతలో జెసిబి లాంటి యంత్రాల కొనుగోలును చేయాలని వారు ఈ సందర్భంగా కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి తెలియజేశారు తైబజార్ వేలాన్ని వెంటనే ఆపకపోతే పట్టణంలో ఉన్నటువంటి చిరు వ్యాపారులందని సమీకరించి మునిసిపల్ కార్యాలయాన్ని దిగ్బంధనం చేస్తామని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు. సమస్యలతో కూడిన మెమొరాండాన్ని కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిపిఎం వడ్డేమాన్ బాలరాజు, ఘనగాని మల్లేష్, మోరిగాడి అశోక్, మోరీగాడి అంజయ్య, ఘనగాని రాజు, డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు యాసారపు ప్రసాద్, బర్ల సిద్ధులు, ఎండి ఖలీల్, ఘనగాని కిష్టయ్య, ఎండి మతిన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రీతి జింటాతో డేటింగ్ రూమర్స్.. ఎట్టకేలకు నోరు విప్పిన బ్రెట్ లీ

స్పోర్ట్స్ డెస్క్: ఆస్ట్రేలియా దిగ్గజ ఫాస్ట్ బౌలర్ బ్రెట్ లీ, తన వ్యక్తిగత జీవితంపై కొన్నేళ్లుగా వస్తున్న వదంతులపై ఎట్టకేలకు స్పందించాడు. బాలీవుడ్ నటి, పంజాబ్ కింగ్స్ సహ యజమాని ప్రీతి జింటాతో డేటింగ్‌లో ఉన్నట్లు వచ్చిన పుకార్లపై అతడు స్పష్టతనిచ్చాడు. ఐపీఎల్ ప్రారంభ సీజన్ (2008)లో బ్రెట్ లీ పంజాబ్ జట్టు తరఫున ఆడిన విషయం తెలిసిందే. ఆ సమయంలో ప్రీతి జింటా, బ్రెట్ లీ మధ్య ప్రేమాయణం నడుస్తోందంటూ అనేక వదంతులు ప్రచారంలోకి వచ్చాయి. అయితే దీనిపై ఏళ్లపాటు మౌనంగా ఉన్న బ్రెట్ లీ, తాజాగా ఓ ఇంటర్వ్యూలో స్పష్టతనిచ్చాడు. 'నేను ఏ రోజు కూడా ఏ బాలీవుడ్ నటితోనూ డేటింగ్ చేయలేదు. ప్రీతి జింటాతో నాకు ఎలాంటి రొమాంటిక్ సంబంధం లేదు. మేమిద్దరం అప్పట్లోనూ, ఇప్పటికీ మంచి స్నేహితులమే. ఆమె ఆనాడు మా పంజాబ్ జట్టుకు ఓనర్‌గా వ్యవహరించారు. ప్రీతి జింటా ఎంతో తెలివైన వ్యక్తి.. ఆమెపై నాకు ఎంతో గౌరవం ఉంది. మా ఇద్దరి మధ్య స్నేహబంధం తప్పా.. ఏ ఇతర బంధం లేదు' అని బ్రెట్ లీ స్పష్టం చేశాడు. ఈ రకమైన వదంతులు తనను ఎప్పుడూ ఇబ్బంది పెట్టలేదని, నిజం ఏమిటో తనకు తెలుసునని




అతడు తేల్చి చెప్పాడు. కాగా, ఈ రూమర్లపై 2010లోనే ప్రీతి జింటా స్పందిస్తూ.. ఏటా బ్రెట్ లీతో తనకు సంబంధాలు కలిపి వార్తలు రాయడం పాతబడిపోయిందని, తమ మధ్య కేవలం స్నేహం మాత్రమే ఉందని కుండబద్దలు కొట్టింది. ఇక బ్రెట్ లీ వ్యక్తిగత జీవిత విషయానికి వస్తే.. ఆయన 2006లో ఎలిజబెత్ కెంప్‌ను వివాహం చేసుకున్నాడు. మనస్పర్థల కారణంగా 2009లో విడాకులు తీసుకున్నారు. ఆ తర్వాత 2014లో లానా అండర్సన్‌ను రెండో వివాహం చేసుకున్నాడు. ప్రీతి జింటా విషయానికొస్తే.. ఆమె అమెరికాకు చెందిన జెన్ గుడెనఫ్ ను ఫిబ్రవరి 29, 2016న వివాహం చేసుకుంది. ఈ దంపతులకు 2021లో సరోగసి ద్వారా కవల పిల్లలు జన్మించారు. ప్రీతి జింటా గత కొన్నేళ్ళ నుంచి బాలీవుడ్‌లో అంత చురుకుగా లేరు. అయితే ప్రస్తుతం సన్నీ డియోల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న 'బత్వారా 1947' సినిమా షూటింగ్‌లో ఉన్నట్లు సమాచారం. ఈ మూవీ ఆగస్టు 14న థియేటర్లలో విడుదల కానుంది.

## ఫిట్‌నెస్ ఐకాన్‌గా విరాట్ కోహ్లీ.. మార్పు వెనుక అసలు స్టోరీ ఇదే!



స్పోర్ట్స్ డెస్క్: టీమిండియా స్టార్ ప్లేయర్, కింగ్ విరాట్ కోహ్లీ ఫిట్‌నెస్ ఏ స్థాయిలో ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. మైదానంలో చాలా చురుకుదనం ఉంటూ, కఠినమైన శిక్షణతో ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందికి కోహ్లీ స్ఫూర్తిగా నిలుస్తున్నాడు. అయితే ఫిట్ నెస్ కు ఎంతో ప్రాధాన్యం ఇచ్చే కోహ్లీ కూడా.. ఒకప్పుడు ఇతర కుర్రాళ్లలాగే చోలే భటూరే, బ్రెడ్ పకోడా, పన్నీర్ ఖుర్చన్, కాస్సాటా ఐస్‌క్రీమ్ వంటి ఆహార పదార్థాలను ఓ రేంజ్ లో తినేవాడు. అలాంటి ఆహార ప్రియుడైన కోహ్లీలో ఈ మార్పు ఎలా వచ్చింది? దీని వెనుక మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్‌తో జరిగిన ఓ సమావేశానికి కారణమైంది. మరి.. ఆ ఇంట్రస్టింగ్ స్టోరీ ఏమిటో ఇప్పుడు చూద్దాం...2022లో కోహ్లీ తన 100వ టెస్ట్ మ్యాచ్ ఆడిన సందర్భంగా బీసీసీఐ ఓ ప్రత్యేక వీడియోను విడుదల చేసింది. అందులో సచిన్ మాట్లాడుతూ.. 2011లో భారత్ ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్నప్పుడు జరిగిన ఒక సంఘటనను గుర్తుచేసుకున్నారు. ఆ సమయంలో కాన్‌బెర్రాలో ఉన్న ఒక థాయ్ రెస్టారెంట్‌కు వెళ్లడం కోహ్లీకి ఎంతో ఇష్టమని సచిన్ తెలిపారు. అయితే, ఒకరోజు రాత్రి భారీగా భోజనం చేసిన తర్వాత కోహ్లీ, సచిన్‌తో కలిసి కాసేపు నడకకు వెళ్లాడు. ఆ సమయంలో విరాట్‌లో ఊహించని మార్పు వచ్చింది.'అన్న.. చాలా అయింది. ఇక నుంచి పూర్తిగా ఫిట్‌నెస్‌పైనే దృష్టి పెట్టాలి. నా లక్ష్యాన్ని సాధించాలనే పట్టుదల నాకు వచ్చేసింది' అని కోహ్లీ తనతో అన్నట్లు సచిన్ వెల్లడించారు. ఆనాడు కోహ్లీలో వచ్చిన ఆ చిన్న ఆలోచనే అతడి జీవన శైలిని పూర్తిగా మార్చేసిందట. అనారోగ్యకరమైన అలవాట్లకు స్వస్తి చెప్పి, కఠినమైన డైట్, క్రమశిక్షణతో కూడిన దినచర్యను అలవర్చుకున్న విరాట్.. నేడు ప్రపంచంలోని అత్యంత ఫిట్టెస్ట్ అథ్లెట్లలో ఒకరిగా ఎదిగి యువతకు ఆదర్శంగా నిలిచాడు.

## సౌతాఫ్రికా టీ20 లీగ్: కీరన్ పొలార్డ్‌ను పక్కన పెట్టిన ఎంఐ

స్పోర్ట్స్ డెస్క్: దక్షిణాఫ్రికా వేదికగా అత్యంత వైభవంగా జరిగే 'ఎస్ఏ20' (ాూా20) లీగ్ ఐదో సీజన్‌కు రంగం సిద్ధమవుతోంది. టోర్నమెంట్‌లో భాగంగా ఫ్రాంచైజీలు తమ రిటెన్షన్లు, ప్రీ-అక్షన్ సైనింగ్స్ ప్రక్రియను పూర్తి చేశాయి. ఐదో సీజన్ ప్రారంభానికి ముందే ఫ్రాంచైజీలు తమ జట్టులో పలు మార్పులు చేర్పులు చేస్తున్నాయి. ఎంఐ కేప్ టౌన్ యాజమాన్యం వెస్టిండీస్ దిగ్గజ ఆటగాడు కీరన్ పొలార్డ్‌ను విడుదల చేసింది. అలానే జోబర్గ్ సూపర్ కింగ్స్ ఫాప్ డుప్లెసిస్‌ను రిలీజ్ చేసింది. ఈ సీజన్?లో మిచెల్ మార్ష్, సామ్ కరన్, జో రూట్, ఫిల్ సాల్ట్, జాసన్ హోల్డర్ వంటి విదేశీ ఆటగాళ్లు ఈసారి లీగ్‌లో ప్రధాన ఆకర్షణగా నిలవనున్నారు. మరోవైపు 'డర్బన్స్ సూపర్ జెయింట్స్', 'పార్ల్ రాయల్స్' జట్లు తమ 19 మంది సభ్యుల పూర్తి జట్లను ఇప్పటికే రిటెన్షన్లు, ప్రీ-ఆక్షన్ సైనింగ్స్ ద్వారా ఖరారు చేశాయి. మిగిలిన ఫ్రాంచైజీల వద్ద మరో 19 ఖాళీ స్థానాలు మిగిలి ఉన్నాయి. డిఫెండింగ్ ఛాంపియన్ 'సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్' తమ జట్టును మరింత పటిష్ఠం చేసుకునే క్రమంలో ఆస్ట్రేలియా టీ20 జట్టు కెప్టెన్ మిచెల్ మార్ష్‌ను తొలిసారిగా తమ జట్టులోకి సొంతం చేసుకుంది. డర్బన్ సూపర్ జెయింట్స్ ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ సామ్ కరన్‌ను దక్కించుకుంది.



పార్ల్ రాయల్స్ ఇంగ్లండ్ టెస్ట్ కెప్టెన్ జో రూట్‌ను వైల్డ్‌కార్డ్ ఎంట్రీగా, అఫ్గానిస్థాన్ ఆల్‌రౌండర్ అజ్మతుల్లా ఒమర్జాయ్‌ను తమ జట్టులోకి ఆహ్వానించాయి. 'ప్రెటోరియా క్యాపిటల్స్' ఇంగ్లండ్ వికెట్ కీపర్-బ్యాటర్ ఫిల్ సాల్ట్, ఆస్ట్రేలియా ప్లేయర్ మాథ్యూ షార్ట్‌లను దక్కించుకుని తమ బ్యాటింగ్ ఆర్డర్‌ను మరింత బలోపేతం చేసుకున్నాయి. మరోవైపు, ప్రముఖ మార్పుల్లో భాగంగా ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ విల్ జాక్స్ ప్రెటోరియా క్యాపిటల్స్ నుంచి 'ఎండీ కేప్ టౌన్' జట్టుకు మారాడు. ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీ యాజమాన్యంలోని జట్టులో జాక్స్‌కి ఇది మూడో సీజన్ కానుంది. ఈ మెగా టోర్నీ ఆరంభానికి ముందే ఆటగాళ్ల మార్పిడితో క్రికెట్‌అభిమానుల్లో అంచనాలు తారస్థాయికి చేరాయి.

Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.